TGTEL/25/A3750

... నిజమే ...

# నిజాయితీ

https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక

"నిజాయితీ" ఒక ముఖ్యమైన నైతిక లక్షణం ఇది విశ్వసనీయత, విధేయత మరియు సమగ్రతను పెంచుతుంది.

ఎడిటర్ : బొడ్డుపల్లి మల్లయ్య సంపుటి 1 సంచిక 57 నెట్‌వర్క్ ఇంచార్జ్ & మెయింటెనెన్స్ : గుండూర్ శ్యామ్. బుధవారం 14 జనవరి 2026 వెల 4:00

## ఉగాది నాటికి సనత్‌నగర్ టిమ్స్ ప్రారంభిస్తాం :

### మంత్రి దామోదర్ రాజనర్సింహ



**హైదరాబాద్, జనవరి 13 (నిజాయితీ) :**
ఉగాది నాటికి సనత్‌నగర్ టిమ్స్‌ను ప్రారంభిస్తామని ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడించారు. అన్ని రకాలుగా పూర్తి స్థాయి సౌకర్యాలతో ఉగాది నాటికి రోగులకు ఇక్కడ వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. సనత్‌నగర్ టిమ్స్ హాస్పిటల్ ఏర్పాటు పనులను మంగళవారం మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆసుపత్రి భవన నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యాయని, ఎలక్ట్రికల్ పనులు కొన్ని ఇంకా చేయాల్సి ఉందని అన్నారు. ఆపరేషన్ థియేటర్లు, డయాగ్నస్టిక్స్, ఇతర పరికరాల ఏర్పాటు చివరి దశలో ఉందని చెప్పారు. ఇప్పటికే అత్యాధునిక టెక్నాలజీతో కూడిన ఎంఆర్ఐ వంటి భారీ యంత్రాలను అమర్చడం పూర్తయిందని పేర్కొన్నారు. తమకు ప్రచార ఆర్భాటం ఉండదు అని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నదే తమ ఆరాటం అని వ్యాఖ్యానించారు.

వెయ్యి పడకల ఈ ఆసుపత్రిలో అన్నిరకాల వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొస్తున్నామని వెల్లడించారు. గుండె సంబంధిత వ్యాధుల చికిత్సలకు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా సనత్‌నగర్ టిమ్స్ ఉంటుందని, ఇక్కడే అవసరమైన పరిశోధనలు జరుగుతాయని తెలిపారు. సనత్‌నగర్ టిమ్స్‌లోనే అత్యాధునిక ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని, అన్ని రకాల అవయవమార్పిడి శస్త్రచికిత్సలు చేసేలా అత్యాధునిక ఆపరేషన్ థియేటర్లు అందుబాటులో తెస్తున్నామని వివరించారు. ఆరోగ్యశాఖలో గత రెండేళ్లలోనే సుమారు 10 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని, ఇంకో 7 వేలకుపైగా ఉద్యోగాల భర్తీ అవుతున్నాయని చెప్పారు. మరిన్ని నోటిఫికేషన్లు ఇవ్వబోతున్నామని, డాక్టర్లు, నర్సులు, పారామెడికల్ సిబ్బందికి ఎలాంటి కొరత ఉండదని మంత్రి తెలిపారు.

## గ్రామ పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు



**హైదరాబాద్, జనవరి 13(నిజాయితీ) :**
సంక్రాంతి పండుగ రోజు గ్రామ పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున శుభాకాంక్షలు తెలియజేస్తూ రూ. 277 కోట్ల నిధుల విడుదలకు డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఆర్థిక శాఖ అధికారులు సోమవారం పంచాయతీలకు రూ. 277 కోట్ల నిధులను వెంటనే విడుదల చేశారు. ప్రజాభవన్‌లో ఆర్థిక శాఖ అధికారుల ముఖ్యసమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో ఆర్థికశాఖ ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయితీ సర్పంచ్‌లకు, వార్డు సభ్యులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సంక్రాతి శుభాకాంక్షలు తెలిపారు.

## ఉగ్రవాద సంస్థలతో సంబంధాలు.. ఐదుగురు ప్రభుత్వ ఉద్యోగుల తొలగింపు




**జమ్మూకాశ్మీర్, జనవరి 13 (నిజాయితీ) :**
ఉగ్రవాద సంస్థలతో సంబంధాలు..ఐదుగురు ప్రభుత్వ ఉద్యోగుల తొలగింపు జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా మంగళవారం ఉగ్రవాద సంస్థలతో సంబంధాలు ఉన్నాయనే అనుమానంతో మరో ఐదుగురు ప్రభుత్వ ఉద్యోగులను తొలగించారు. 2020 నుండి సిన్హా నేతృత్వంలోని కేంద్రపాలిత ప్రాంత పరిపాలన, ఉగ్రవాద సంస్థల కోసం పనిచేస్తున్నట్లు తేలిన 85 మంది ప్రభుత్వ ఉద్యోగులను తొలగించింది. తొలగించబడిన వారిలో ఉపాధ్యాయుడు మహమ్మద్ ఇష్ఫాక్, ల్యాబ్ టెక్నీషియన్ తారిఖ్ అహ్మద్ షా, అసిస్టెంట్ లైన్‌మ్యాన్ బషీర్ అహ్మద్ మీర్, అటవీ శాఖలో ఫీల్డ్ వర్కర్ ఫరూఖ్ అహ్మద్ భట్, మరియు ఆరోగ్య శాఖలో డ్రైవర్ మహమ్మద్ యూసుఫ్ ఉన్నారు. మహమ్మద్ ఇష్ఫాక్ పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న లష్కరే తోయిబా (ఎల్ఈటీ) ఉగ్రవాద సంస్థ కోసం పనిచేస్తున్నాడు. అతను పొరుగు దేశం నుండి పనిచేస్తున్న "ఉగ్రవాది"గా ప్రకటించబడిన ఎల్ఈటీ కమాండర్ మహమ్మద్ అమీన్ అలియాస్ అబు ఖుబైబ్‌తో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది.

## సమ్మక్క సారక్క సీతక్క పాట సిడిని ఆవిష్కరించిన మంత్రి సీతక్క



**వరంగల్, జనవరి 13 (నిజాయితీ) :**
సమ్మక్క సారక్క సీతక్క పాట సిడిని ఆవిష్కరించిన మంత్రి సీతక్క
ప్రముఖ కళాకారుడు, గాయకుడు గడ్డం సంతోష్ వారి బృందంతో కలిసి తెలంగాణ కుంభమేళాగా ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా పాట రచించి, పాడి, వీడియో రూపంలో చిత్రీకరించిన సమ్మక్క సారక్క సీతక్క పాట సిడిని మంగళవారం ప్రజా భవన్ లో మంత్రి సీతక్క చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ పాటలో రాష్ట్ర మంత్రి సీతక్క కూడా తన గానం కలిపి సమ్మక్క సారక్కలపై ఉన్న భావోద్వేగాన్ని పంచుకున్నారు. సమ్మక్క సారక్క జాతర కోసం గడ్డం సంతోష్ వారి బృందం పాడిన పాటను రాష్ట్ర ప్రజలందరూ ఆదరించాలని మంత్రి సీతక్క వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డం సంతోష్ వారి బృందం కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో రైస్ మిల్లులపై విజిలెన్స్ ఆకస్మిక దాడులు



**హైదరాబాద్, జనవరి 13 (నిజాయితీ) :**
ప్రభుత్వ ధాన్యం మళ్లింపును అరికట్టేందుకు రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం రాష్ట్ర వ్యాప్తంగా ఏక కాలంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది. విజిలెన్స్ టీమ్ 8 బృందాలుగా విడిపోయి వరంగల్, కరీంనగర్, హైదరాబాద్, నల్లగొండ, మహబూబాబాద్, పెద్దపల్లి, రంగారెడ్డి, వికారాబాద్, నారాయణపేట, సూర్యాపేట, కామారెడ్డి, నిజామాబాద్ మొత్తం 9 జిల్లాల్లో 19 రైస్ మిల్లులను తనిఖీ చేశారు. అందులో 14 మిల్లుల్లో భారీ ఎత్తున అక్రమాలు జరిగినట్లుగా నిర్ధారించారు. అదేవిధంగా మిగిలిన 5 మిల్లులకు నోటీసులు జారీ చేసి అబ్జ ర్వేషన్‌లో పెట్టారు. కాగా, తనిఖీల్లో భాగంగా మొత్తం సుమారు 1.90 లక్షల క్వింటాళ్ల ధాన్యం, 1.72 లక్షల బస్తాలు మాయమయ్యాయని, ప్రభుత్వ ఖజానాకు రూ.60 కోట్లకు పైగా నష్టం వాటిల్లిందని విజిలెన్స్ అధికారులు లెక్క తేల్చారు. ఇందులో నారాయణపేటలో రూ. 15.91 కోట్లు, కామారెడ్డి, -నిజామాబాద్ జిల్లాల్లో రూ. 19.73 కోట్లు, సూర్యాపేటలో రూ. 19.32 కోట్లు, పెద్దపల్లిలో రూ. 11.38 కోట్ల విలువైన ధాన్యం తక్కువగా ఉన్నట్లుగా పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండల పరిధిలోని పూసాల గ్రామంలోని జానకీరామ ఇండస్ట్రీస్ మిల్లును ఏకంగా సీజ్ చేశా రు. గతంలో నేరాలకు పాల్పడిన మంథనిలోని మారుతి ఇండస్ట్రీస్‌పై క్రిమినల్ చర్యలు పూర్తి చేశారు. అక్రమాలకు పాల్పడిన మిల్లులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడమే కాకుండా వారి లైసెన్సుల రద్దు చేసి బ్లాక్ లిస్టింగ్ పెడతామని, ధాన్యం రికవరీ కోసం పౌర సరఫరాల శాఖకు సిఫార్సు చేస్తామని విజిలెన్స్ అధికారులు తెలిపారు.

## కెటిఆర్‌కు మరో అంతర్జాతీయ ఆహ్వానం

**హైదరాబాద్, జనవరి 13 (నిజాయితీ) :**
కెటిఆర్‌కు మరో అంతర్జాతీయ ఆహ్వానం
బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కెటి రామారావుకు అంతర్జాతీయ స్థాయిలో మరో ప్రతిష్టాత్మక ఆహ్వానం లభించింది. మంత్రిగా ఆయన హయాంలో చేసిన అసాధారణ కృషిని, తెలంగాణను ప్రపంచ పటంలో సమున్నత స్థాయిలో నిలిపిన తీరును గుర్తిస్తూ, అంతర్జాతీయ వేదికలపై తన ఆలోచనలను పంచుకోవాల్సిందిగా కెటిఆర్‌కు ఆహ్వానం అందింది. సాంకేతికత, పాలన, సుస్థిర అభివృద్ధి, పట్టణ అభివృద్ధి, ఆర్థిక వృద్ధిపై ఆయనకు ఉన్న లోతైన అవగాహన ప్రపంచవ్యాప్తంగా విద్యా, విధాన నిర్ణేత, వ్యాపార వేదికలపై బలమైన ముద్ర వేసింది. ఈ క్రమంలో, న్యూయార్క్ నగరంలోని కొలంబియా బిజినెస్ స్కూల్(సిబిఎస్)లో 2026 ఏప్రిల్ 4న జరగనున్న 21వ వార్షిక ఇండియా బిజినెస్ కాన్ఫరెన్స్(ఐబిసి)లో ప్రసంగించాలని కెటిఆర్‌కు ఆహ్వానం అందించింది. ఈ సదస్సును నిర్వహించే విద్యార్థి విభాగం సౌత్ ఆసియా బిజినెస్ అసోసియేషన్(ఎస్ఎబిఎ) ఈ మేరకు ఆయనను ఆహ్వానించింది.

భారతదేశ వ్యాపార, ఆవిష్కరణ, విధాన నిర్ణయ రంగాలపై మేధోమథనం జరిగే ప్రపంచంలోని అత్యున్నత వేదికలలో 'ఇండియా బిజినెస్ కాన్ఫరెన్స్' ఒకటి. గత 21 ఏళ్లుగా న్యూయార్క్‌లో నిర్వహిస్తున్న ఈ సదస్సు, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారతదేశం పోషిస్తున్న పాత్రపై చర్చించేందుకు ప్రభుత్వం, పరిశ్రమలు, విద్యాసంస్థలు, ప్రవాస భారతీయులకు ఒక వేదికగా నిలుస్తోంది. 2026 ఎడిషన్ కాన్ఫరెన్స్‌లో జెరోధా వ్యవస్థాపకులు నిఖిల్ కామత్ ప్రధాన వక్తగా వ్యవహరించనున్నారు. గతంలో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్, పాలో ఆల్టో నెట్‌వర్క్ సిఇఒ నికేష్ అరోరా, డ్రీమ్ 11 సహ వ్యవస్థాపకులు హర్ష్ జైన్ వంటి ప్రముఖులు ఈ వేదికపై ప్రసంగించారు. ఇటీవల హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో జరిగే హార్వర్డ్ ఇండియా కాన్ఫరెన్స్‌కు ఆహ్వానం అందగా, తాజాగా కొలంబియా బిజినెస్ స్కూల్ నుండి కూడా కెటిఆర్ ఆహ్వానం రావడం విశేషం. గత ఏడాది కూడా ఆయన ఆక్స్‌ఫర్డ్ ఇండియా వీక్ సందర్భంగా ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో ప్రసంగించి అందరి ప్రశంసలు అందుకున్నారు. కెటిఆర్‌ను విశిష్ట వక్తగా ఆహ్వానించడం తమకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ప్రజా సేవలో కెటిఆర్ చేసిన కృషి, భారతదేశ అభివృద్ధి పథంలో ఆయన పోషించిన పాత్రను ఈ సందర్భంగా వారు కొనియాడారు.

బుధవారం
జనవరి 14, 2026
TGTEL/25/A3750 ... నిజమే ...
నిజాయితీ
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక



# 'ప్రణామ్ డే కేర్ సెంటర్' ను ప్రారంభించిన ఎమ్మెల్యే





**మహబూబ్‌నగర్, జనవరి 13 (నిజాయితి) :** రాష్ట్ర ప్రభుత్వం వృద్ధుల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన 'ప్రణామ్ డే కేర్ సెంటర్' ను మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రిబెన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రిటైర్మెంట్ వయస్సు దాటిన తర్వాత వయోవృద్ధులు ఒంటరితనం, మానసిక ఒత్తిడికి లోనవకుండా ఉండేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో ఆలోచించి ఈ డే కేర్ సెంటర్ లను ఏర్పాటు చేశారని తెలిపారు. వృద్ధులు మానసికంగా ఉల్లాసంగా ఉండేందుకు, సామాజికంగా కలిసిమెలిసి జీవించేందుకు ఈ కేంద్రం ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. రెడ్ క్రాస్ సంస్థ పర్యవేక్షణలో, జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ డే కేర్ సెంటర్ నిర్వహించబడుతుందని చెప్పారు. వృద్ధులు తమ కాలక్షేపం కోసం ఇక్కడికి వచ్చి, తోటివారితో సరదాగా సమయం గడిపే విధంగా అవసరమైన అన్ని సౌకర్యాలతో ఈ కేంద్రాన్ని సరికొత్తగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పర్సన్ ఇన్‌చార్జీ గోనెల శ్రీనివాసులు, జిల్లా సంక్షేమ శాఖ అధికారి జరీనా బేగం, సీనియర్ సిటిజన్స్ ఫోరం నాయకులు జగపతి రావు, రాజసింహుడు, నాగభూషణం, అనంతరెడ్డి, కోటిరెడ్డి, అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

# తాడూరులో ఘనంగా రైతు సంబరాలు


## ఎద్దుల బండలాగుడు పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి



**తాడూర్, జనవరి 13 (నిజాయితి) :**
తాడూరు మండల కేంద్రంలో నిర్వహిస్తున్న రైతు సంబరాల్లో భాగంగా ఎద్దుల బండలాగుడు పోటీలను నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ రైతుల పండుగ అని, రైతుల శ్రమ ఫలించిన ఆనందాన్ని ప్రతిబింబించేదే ఈ సంబరాలు అని అన్నారు. గ్రామీణ క్రీడలు, సంప్రదాయ కార్యక్రమాలు మన సంస్కృతికి ప్రతీకలని, వీటిని భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు.
రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, వ్యవసాయ రంగాభివృద్ధికి అనేక పథకాలను అమలు చేస్తూ రైతులను ఆదుకుంటోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.
ఇలాంటి కార్యక్రమాలు రైతుల్లో ఉత్సాహాన్ని పెంచడమే కాకుండా గ్రామీణ ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని అన్నారు.
ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు, సర్పంచ్ సంధ మల్లయ్య, కౌన్సిలర్స్, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, రైతులు, యువకులు, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# బాలసదన్ భవన నిర్మాణాన్ని శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**నాగర్‌కర్నూల్, జనవరి 13 (నిజాయితి) :** నాగర్‌కర్నూల్ పట్టణ పరిధిలోని ఎండబెట్ల ప్రాంతంలో 1.5 కోట్ల రూపాయల వ్యయంతో నూతనంగా మంజూరు అయిన బాలసదన్ భవన నిర్మాణాన్ని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డా. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, బాలల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, బాలసదన్ భవనం నిర్మాణం ద్వారా అనాథ మరియు ఆశ్రయం లేని పిల్లలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. ఆధునిక వసతులతో ఈ భవన నిర్మాణం జరగడం వల్ల పిల్లల భవిష్యత్తు మరింత భద్రమవుతుందని తెలిపారు. అభివృద్ధి పనుల్లో భాగంగా నాగర్‌కర్నూల్ పట్టణంలో అన్ని వర్గాల ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు ,మాజీ కౌన్సిలర్స్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు

## జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,



**నాగర్‌కర్నూల్, జనవరి 13 (నిజాయితి) :** నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ప్రజలు భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు ఆయన భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు.
జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ... సంస్కృతి-సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సంక్రాంతి పండుగ వేళ తెలుగు లోగిళ్లు అలనాటి అనుభూతులకు వేదికలుగా మారుతాయని అన్నారు. ప్రతి ఒక్కరూ పండుగ సమయానికి తమ స్వగ్రామాలు, ఇళ్లకు చేరుకొని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడుపుతారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేకించి ఉదయాన్నే వేసే ముగ్గులు, గొబ్బెమ్మలు, అక్కడి సందడి ఎంతో ఆనందాన్ని ఇస్తుందని చెప్పారు. ధాన్యం ఇళ్లకు చేరే ఈ సమయంలో రైతులతో పాటు సమాజంలోని అన్ని వర్గాల వారు సిరిసంపదలతో ఈ పండుగను ఘనంగా జరుపుకుంటారని పేర్కొన్నారు. గ్రామాలతో పాటు పట్టణాల్లో కూడా భోగి మంటలు, రంగురంగుల ముగ్గులు, గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసుల పాటలు, గాలిపటాల సందడి పండుగ శోభను మరింత పెంచుతాయని అన్నారు. ఇళ్లల్లో పిండివంటలు, పశువుల అలంకరణలతో సంక్రాంతి పండుగ ఒక ప్రత్యేక వాతావరణాన్ని సంతరించుకుంటుందని తెలిపారు.
గాలిపటాలు ఎగురవేసే సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. ప్రజలంతా పండుగను ప్రశాంతమైన, సురక్షిత వాతావరణంలో ఆనందంగా జరుపుకోవాలని ఆయన కోరారు.

# వేగం కన్నా ప్రాణం మిన్నా

## ట్రాఫిక్ రూల్స్ భయం వలన కాదు బాధ్యత తో పాటించాలి.

## "సేవ్ లైఫ్, సేవ్ ఫ్యామిలీ, సేవ్ సొసైటీ"

## ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్



**నాగర్‌కర్నూల్, జనవరి 13 (నిజాయితి) :**
"అరైవ్ అలైవ్"కార్యక్రమంలో భాగంగా మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో రోడ్ సేఫ్టీ పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రోడ్ సేఫ్టీ అంటే కేవలం ట్రాఫిక్ నియమాలను భయం వలన పాటించడం కాదు , బాధ్యతాయుతంగా ఇది మన జీవితాలను కాపాడుకోవడం కోసం, కుటుంబం సురక్ష, సమాజ భవిష్యత్ గురించి. ఒక రోడ్ యాక్సిడెంట్ జరిగినప్పుడు ఆ సంఘటన జీవితం మొత్తం మరచిపోలేము, ఆ రోడ్ యాక్సిడెంట్ ఒక క్షణంలో జరుగుతుంది కానీ దాని ప్రభావం కుటుంబం పై జీవితకాలం ఉండిపోతుంది.
ఈ రోడ్ యాక్సిడెంట్లకు ముఖ్య కారణాలు అతివేగం, తాగి వాహనం నడపడం, హెల్మెట్ / సీట్ బెల్ట్ పెట్టుకోకపోవడం, మొబైల్ లో మాట్లాడుతూ వాహనం నడపడం, ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడం. ఈ చిన్న చిన్న తప్పులే ఒక పెద్ద ప్రమాదాలుగా మారుతాయని, హెల్మెట్/సీట్ బెల్ట్ పెట్టుకోవడం మన కష్టం అనిపించొచ్చు కానీ అది మన జీవితాన్ని కాపాడుతుందని తెలిపారు. అలాగే ఒక రోడ్ యాక్సిడెంట్ వల్ల ఒక వ్యక్తి చనిపోతే ఆ వ్యక్తి కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందని ఆ వ్యక్తి లేని బాధలను ఆ కుటుంబానికి ఎవరు తీర్చే లేరని తెలిపారు.
రోడ్ సేఫ్టీ అంటే పోలీసుల బాధ్యత మాత్రమే కాదు మనందరి బాధ్యత అని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలకి రోడ్ సేఫ్టీ గురించి నేర్పించాలి. ఏదైనా యాక్సిడెంట్ జరిగిన తర్వాత బాధపడడం కాదు యాక్సిడెంట్ జరగకుండా చూసుకోవాలని తెలిపారు.
మనందరి లక్ష్యం ఒకటే బాధ్యతాయుతంగా ట్రాఫిక్ రూల్స్ పాటించడమని సూచించారు.
ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి. ఎన్.వెంకటేశ్వర్లు, ఆర్టీసీ డిపో మేనేజర్ యాదయ్య, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, గాయత్రి హాస్పిటల్ ఆర్థోపెడిక్ ఇమ్రాన్, డీఎస్పీ బుర్రి శ్రీనివాస్, సిఐలు కనకయ్య, ఉపేందర్ రావ్,అశోక్ రెడ్డి మరియు రోడ్డు ప్రమాదంలో గాయపడిన/ ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులు

# బీసీ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తా

## ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి



**నాగర్‌కర్నూల్, జనవరి 13 (నిజాయితి) :**
నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డు బీసీ కాలనీ అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్సీ కూచుకుల్లా దామోదర్ రెడ్డి అన్నారు 12 13 తేదీలలో బీసీ కాలనీలో నిర్వహించిన సంక్రాంతి క్రీడోత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారులి
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా బీసీ కాలనీ ప్రజలు వేడుకల్లో పాల్గొనడం సంతోషం ఇయ్యమని ఆయన అన్నారు ఇలాంటి పండుగ సందర్భంలో క్రీడా పోటీలు నిర్వహించడం మట్టిలోని మాణిక్యాలను వెలికితీయడం అభినందనీయమని ఆయన అన్నారు క్రీడల్లో అనేకమంది నైపుణ్యాన్ని సాధించి భారత దేశ గౌరవాన్ని ప్రపంచం పరిచయం చేస్తున్న క్రీడాకారులను ఇన్స్పిరేషన్ గా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఎల్లప్పుడూ జీవించాలని ఆయన తెలిపారు బీసీ కాలనీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని హామీని ఇచ్చారు సిసి రోడ్లు డ్రైనేజీ ఇంటి నెంబర్లు కరెంటు లో వోల్టేజ్ సమస్యలకు త్వరలోనే పరిష్కారం చూపుతానని ఆయన అన్నారు అంగన్వాడి కేంద్రం హెల్త్ సెంటర్ ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు అనంతరం పోటీలో పాల్గొన్న విజేతలకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఈ పోటీలకు న్యాయనిర్ణేతలుగా కందికొండ గీత గీతా రాణి సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాసు బీసీ కాలనీ పరిరక్షణ కమిటీ గౌరవ సలహాదారులు పర్వతాలు బిసి కాలనీ పరిరక్షణ కమిటీ అధ్యక్షులు రమేష్ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మధు బిసి కాలనీ పరిరక్షణ కమిటీ నాయకులు రవి అంబేద్కర్ గోపాల్ రామ్ రాజ్ శ్యామ్ పార్వతమ్మ రేణుక పద్మ రాము కాంగ్రెస్ పార్టీ నాయకులు పాపమ్మ పిడికిల శ్రీను నరసింహ తదితరులు పాల్గొన్నారులి

# విశ్వహిందూ పరిషత్ విభాగ్ కార్యదర్శిగా నలిగేసి లక్ష్మీనారాయణ నియామకం



**మహబూబ్‌నగర్ జనవరి 13 (నిజాయితి) :**
జనవరి 10, 11 తేదీలలో పాలమూరు జిల్లా కేంద్రంలోని బృందావన్ గార్డెన్ ఫంక్షన్ హాల్ నందు జరిగిన విశ్వహిందూ పరిషత్ తెలంగాణ ప్రాంత సమావేశాలు జరిగాయి, అందులో అనేక మంది బాధ్యతలు మార్పులు చేర్పులో భాగంగా పాలమూరు జిల్లాకు చెందిన నలిగేసి లక్ష్మీనారాయణ ను విశ్వహిందూ పరిషత్ విభాగం కార్యదర్శిగా ప్రకటించారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో మొత్తం వీరు చూసుకుంటారు. గత 20 సంవత్సరాల నుండి దాదాపు అనేక బాధ్యతలు అనగా పాలమూరు నగర కార్యదర్శిగా, మరియు జిల్లా సహకార దర్శిగా, జిల్లా కార్యదర్శిగా, విభాగ సహకార దర్శిగా పనిచేసే, ఇప్పుడు పూర్తిస్థాయిగా విభాగ్ కార్యదర్శిగా నియమించబడినందుకు విశ్వహిందూ పరిషత్ పెద్దలు వారిని అభినందించారు.

# కల్వకుర్తి నియోజకవర్గంలో ముగ్గుల పోటీలు



**కల్వకుర్తి జనవరి 13 (నిజాయితి) :** ఉప్పల వెంకటేష్ జన్మదినం సందర్భంగా
మంగళవారం కడ్తల్ మండలం చరికొండ గ్రామంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. పోటీల్లో గెలిచిన విజేతలకు మొదటి బహుమతి 3000 - పట్టు చీర, రెండవ బహుమతి 2000 - పట్టు చీర, మూడవ బహుమతి 1000 - పట్టు చీర మరియు మిగితా బెస్ట్ 5 ఆడపడుచులకు చీరలు అందజేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లాలికోట నరసింహ గౌడ్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు లాలికోట జంగయ్య గౌడ్ మరియు సిద్ధమోని నరేష్ గౌడ్ గ్రామ సీనియర్ నాయకులు సాపా నరేష్,సాబర్, మేడ నర్సింహ, సంగెం శ్రీను, బాదం మహావీర, కాసాని దశరథం, సాప వెంకటయ్య, జంగయ్య,దర్గయ్య, మహేందర్ మరియు సీనియర్ నాయకులు అందరూ పాల్గొన్నారు

# కల్వకుంట్ల కుటుంబం మొత్తం పాలమూరు ద్రోహులే.

## : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్, జనవరి 13 (నిజాయితి) :** మహబూబ్‌నగర్‌లో సోమవారం జరిగిన కేటీఆర్ మీటింగ్ అభివృద్ధిపై చర్చించేందుకు కాదు, పాలమూరు ప్రజల జ్ఞాపకశక్తిని తక్కువ చేసి మాట్లాడేందుకు, వారి సహనాన్ని పరీక్షించేందుకు జరిగిన సభగా మారిందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. మహబూబ్‌నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తెలిసి కొన్ని, తెలియక కొన్ని, రాసిచ్చినవి కొన్ని కేటిఆర్ మాట్లాడి వెళ్లడమే కాదు, ప్రజలను మళ్లీ మభ్యపెట్టే ప్రయత్నం బహిరంగంగానే జరిగిందని ఆయన ఆరోపించారు. మహబూబ్‌నగర్ ప్రజలు కేసీఆర్, కేటీఆర్‌లను మాత్రమే కాదు, మొత్తం కల్వకుంట్ల కుటుంబాన్ని పాలమూరు ద్రోహులుగానే చూస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. మీ పదేళ్ల పాలన పై విసుగు చెంది ప్రజలు ప్రజా ప్రభుత్వానికి పట్టంకట్టారని అన్నారు. మహబూబ్‌నగర్ అంటే ఓటు బ్యాంక్ మాత్రమే, అవసరం తీరిన తర్వాత విస్మరించాల్సిన ప్రాంతం అన్న భావనతోనే బిఆర్ఎస్ నాయకులు పాలన చేశారని తీవ్రంగా విమర్శించారు. పాలమూరు ప్రాంతం వలసలకు చిరునామాగా మారిందని, పేదరికం, నిరుద్యోగం, విద్యలో వెనుకబాటుతనం ఈ ప్రాంతాన్ని పట్టిపీడించాయని "పాలమూరు" పేరును పదే పదే వందలసార్లు నోట్లో నానబెట్టి, చివరకు ఆ పేరునే ముంచేశారని మండిపడ్డారు. ఇది నిర్లక్ష్యం కాదు, అనుకోని తప్పు కాదు పూర్తిగా తెలిసే చేసిన తీరని ద్రోహమని స్పష్టం చేశారు. మహబూబ్‌నగర్ లో 2009లో టీఆర్ఎస్ పార్టీకి 10 శాతం కూడా ఓటింగ్ లేని పరిస్థితిలో తెలంగాణ ఉద్యమం నిలబడాలనే ఏకైక ఉద్దేశంతో కేసీఆర్‌ను మహబూబ్‌నగర్ నుంచి ఎంపీగా గెలిపించామని గుర్తు చేశారు. కానీ అదే కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక మహబూబ్‌నగర్‌ను పూర్తిగా పక్కన పెట్టి, నిధులు ఇవ్వకుండా, అభివృద్ధి అంచులకు కూడా రానివ్వకుండా రాజకీయంగా శిక్షించారని ఆరోపించారు.

రాజకీయ బిక్ష పెట్టిన మహబూబ్‌నగర్‌ను అభివృద్ధికి ఆమడదూరంలో ఉంచి, ఈరోజు మళ్లీ ఉపన్యాసాలు ఇవ్వడం సిగ్గుచేటని అన్నారు. మహబూబ్‌నగర్ గురించి మాట్లాడే నైతిక అర్హత కేసీఆర్‌కు, కేటీఆర్‌కు లేదని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. జూరాల పై నుంచి వచ్చే నీటిని తన కాలు అడ్డం పెట్టి ఉమ్మడి మహబూబ్‌నగర్‌ను సస్యశ్యామలం చేస్తానని మాయమాటలు చెప్పి, వాస్తవంలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును శ్రీశైలానికి తరలించింది ఎవరో చెప్పాలని ప్రశ్నించారు. కృష్ణా జలాలను జగన్ మోహన్ రెడ్డికి కట్టబెట్టిన అంశాన్ని అసెంబ్లీలో ప్రశ్నిస్తే, సమాధానం చెప్పేందుకు ఒక్కరైనా ముందుకు రాకపోవడం వాళ్ల పాలనకు తుది సర్టిఫికెట్ అని అన్నారు. జూరాల దగ్గర ఉన్న పాలమూరు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ఎందుకు శ్రీశైలానికి తీసుకుపోతున్నావని అడిగిన దాఖలాలు ఉన్నాయా? అని ప్రశ్నించారు.

అది అంతర్ రాష్ట్ర ట్రిబ్యునల్ పరిధిలోకి పోతుంది, జలవివాదాలకు దారితీస్తుంది , పర్యావరణ అనుమతులు రావు అని చెప్పి ఒక్క రోజైనా కేసిఆర్ తో మాట్లాడినారా? ఉమ్మడి జిల్లాకు చెందిన బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యేలు, మంత్రులు ఒక్కరైనా కేసీఆర్‌ను ప్రశ్నించారా అని ఎదురు ప్రశ్నించారు. ప్రశ్నించే ధైర్యం లేక, పదవుల కోసం మౌనంగా ఉండిపోయారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నాడు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా ఉన్న తాను కేటీఆర్‌ను మహబూబ్‌నగర్‌కు తీసుకొచ్చి, ఇక్కడి ప్రజల సమస్యలు, బాధలు, వాస్తవ పరిస్థితులు కళ్లకు కట్టినట్లు వివరించినదీ తానేనని చెప్పారు. జూరాల నీటిని ఒడిసి పట్టుకునే చిత్తశుద్ధి అప్పుడే ఉండి ఉంటే, వర్షాకాలంలో వృథాగా పోయే నీటితో ఉమ్మడి మహబూబ్‌నగర్ అంతా సస్యశ్యామలంగా మారేదని అన్నారు. కనీసం 70 టీఎంసీల నీరు రైతాంగానికి దక్కేదని, కానీ అప్పట్లో ఒక్క జిల్లా నాయకుడు కూడా కేసీఆర్‌ను ప్రశ్నించే ధైర్యం చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐదేళ్లు ఎంపీగా ఉండి మహబూబ్‌నగర్‌కు ఐదు సార్లు కూడా రాని వారిని ప్రజలు లెక్కల్లో పెట్టడం లేదని ఎద్దేవా చేశారు. సిరిసిల్ల, మెదక్, గజ్వేల్‌లను తమ సొంత జిల్లాల్లా చూసి, ఉమ్మడి మహబూబ్‌నగర్‌ను మాత్రం కావాలని మోసం చేశారని ఘాటుగా ఆరోపించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నారాయణపేట, మక్తల్, కొడంగల్ ఎత్తిపోతల పథకాలకు అనుమతులు మంజూరు చేసి రైతుల పట్ల ముఖ్యమంత్రి గారికి ఉన్న నిజమైన మమకారాన్ని చేతల ద్వారా చూపించామని అన్నారు. మాటలు కాదు పనులే మా సమాధానం అని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ప్రతిపక్షంలోకి వెళ్లిన తర్వాత కేసీఆర్ రెండు సంవత్సరాల్లో అసెంబ్లీకి రెండుసార్లు మాత్రమే వచ్చారని,అప్పుడు కూడా 20 నిమిషాలు కూడా సభలో కూర్చోలేకపోయారని విమర్శించారు. ఇది ప్రజాస్వామ్యంపై వాళ్లకు ఉన్న గౌరవం ఎంత ఉందో స్పష్టంగా చూపుతోందని అన్నారు.

మహబూబ్‌నగర్ జిల్లా రూపురేఖలు ఇక తప్పకుండా మారబోతున్నాయని స్పష్టం చేస్తూ, పాలమూరు యూనివర్సిటీ లో లా కళాశాల, ఇంజినీరింగ్ కళాశాల తో పాటు, ట్రిపుల్ ఐటీ వంటి కీలక విద్యాసంస్థలు ఇప్పటికే మహబూబ్‌నగర్ కు తీసుకువచ్చామని, ఇంకా మరిన్ని రాబోతున్నాయని తెలిపారు. గతంలో చేపల మార్కెట్, కూరగాయల మార్కెట్ పెట్టాలనుకున్న నగరం నడిబొడ్డున, ఇప్పుడు యువతకు ఉపాధి, భవిష్యత్తు ఇచ్చే స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు, విజ్ఞాన కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. పార్లమెంటు ఎన్నికల్లో మహబూబ్ నగర్ పట్టణంలో బిఆర్ఎస్ పార్టీకి కేవలం 5571 ఓట్లు వచ్చాయంటే బిఆర్ఎస్ పార్టీ పరిస్థితిని అర్థం చేసుకోవచ్చని ఆయన చెప్పారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అద్భుతమైన ఫలితాలు వచ్చాయని, రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో 50 స్థానాలకు పైగా కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించడం ఖాయమని, బీఆర్ఎస్ ఐదు స్థానాలకే పరిమితం కావడం తప్పదని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి గారు రెండు సంవత్సరాలలో రూ.2000 కోట్లతో మహబూబ్‌నగర్ అభివృద్ధి కి చేయూత ఇచ్చారని, మహబూబ్‌నగర్ ను తెలంగాణలోనే మోడల్ జిల్లాగా మార్చే డ్రీమ్ ప్రాజెక్ట్‌ను చేపడుతున్నారని, హైదరాబాద్, వరంగల్ తర్వాత అంతగొప్ప మహానగరంగా మహబూబ్‌నగర్‌ను తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. మహబూబ్‌నగర్ ప్రజలు ఇక మాటలు నమ్మరని, చేస్తున్న అభివృద్ధినే నమ్ముతారని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారే పల్లి సురేందర్ రెడ్డి, సిజే బెనహార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ఎన్నికల అధికారిగా ఎం. రఘునాథరావు

**నాగర్‌కర్నూల్, జనవరి 13 (నిజాయితి) :**
నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశాల మేరకు, భారత రెడ్ క్రాస్ సొసైటీ నాగర్‌కర్నూల్ జిల్లా శాఖ ఎన్నికల నిర్వహణకు ఎం ,రఘునాథరావును ఎన్నికల అధికారి (ఎలక్షన్ ఆఫీసర్)గా నియమించడం జరిగింది. కలెక్టర్ ఆదేశాలకు అనుగుణంగా, ఎన్నికల షెడ్యూల్‌ను సిద్ధం చేసి కార్యాలయంలో తెలియచేయడం జరిగింది.

**ఎన్నికల షెడ్యూల్ వివరాలు:**
ఎన్నికల షెడ్యూల్ జారీ తేదీ: 13.01.2025, ఓటర్ల జాబితా ప్రచురణ మరియు అభ్యంతరాల స్వీకరణ తేదీలు : 20.01.2026 మరియు 21.01.2026 (ఈ తేదీలలో ఓటర్ల జాబితాపై వచ్చిన అభ్యంతరాలను ఎన్నికల నిబంధనల ప్రకారం స్వీకరించి పరిశీలించబడును.) ఎన్నికల ప్రకటన జారీ తేదీ: 23.01.2026, నామినేషన్ల స్వీకరణ తేదీలు : 24.01.2026 మరియు 27.01.2026 వరకు, నామినేషన్ల పరిశీలన (స్క్రూటిని): 29.01.2026, నామినేషన్ల ఉపసంహరణ తేదీ: 29.01.2026 మరియు పోలింగ్ తేదీ: 06.02.2026.

## తెల్కపల్లిలో సిఎం కప్ టార్చ్ ర్యాలీ

### జ్యోతి ప్రజ్వలన చేసి ర్యాలీని ప్రారంభించిన ఎంపీడీవో గుగులోత్ తరుణ్, మండల ఎస్సై నరేష్
### ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక సర్పంచ్ కొమ్ము చంద్రశేఖర్





**తెల్కపల్లి, జనవరి 13 (నిజాయితి) :**
మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణం నుండి ప్రారంభమైన సీఎం కప్ టార్చ్ ని ఎంపీడీవో గుగులోత్ తరుణ్ మరియు మండల ఎస్సై నరేష్ జ్యోతి ప్రజ్వలన చేసి టార్చ్ ర్యాలీని ప్రారంభించడం జరిగింది. ఇట్టి కార్యక్రమము ఉన్నత పాఠశాల గ్రౌండ్ నుంచి స్థానిక బస్టాండ్ వరకు ర్యాలీగా వెళ్లి ఆటల పోటీలను అధికారికంగా ప్రారంభించడం జరిగింది. ఈ సీఎం కప్ ఆటలు ఆడాలనుకున్న క్రీడాకారులు ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవలెను. ఈనెల 17వ తేదీ నుండి ఆటల పోటీలు ప్రారంభమగును, ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకున్న క్రీడాకారులను మాత్రమే ఈ ఆటల పోటీలకు అనుమతించబడును. కావున తెలకపల్లి మండలంలోని ఆసక్తి గల క్రీడాకారులు ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోగలరు అని ఈ సందర్భంగా ఎంపీడీవో గుగులోత్ తరుణ్ తెలపడం జరిగింది . https://satg.telangana.gov.in/. ఈ లింక్ లో రిజిస్ట్రేషన్ చేసుకోగలరు. ఇట్టి కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కొమ్ము చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొని ర్యాలీని విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వారణాసి శ్రీనివాసులు , మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ ఎం యాదయ్య స్థానిక యువకులు, వార్డ్ సభ్యులు మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శోభన్ బాబు మరియు పీడీలు సీనయ్య, బాలయ్య గణేశ్వరి, పర్వతాలు మరియు ఎంఆర్సి సిబ్బంది వేముల వెంకటేష్, బాల్ నరసింహ రేనయ్య, శ్యామ్ సుందర్ పాల్గొనడం జరిగింది.

## వైభవంగా గోదాదేవి కల్యాణం...



**నాగర్‌కర్నూల్ జనవరి 13 (నిజాయితి) :**
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఓంనగర్ కాలనీ లో గల శ్రీ పబ్బతి హనుమాన్ దేవాలయంలో ధనుర్మాసం ప్రత్యేక పూజల కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాడు గోదాదేవి కళ్యాణం వేదమూర్తులైన బ్రాహ్మణులచే వైభవంగా నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు మాడభూషి అజయ్ కుమార్ శర్మన్ తెలిపారు. వేదమూర్తులైన బ్రాహ్మణులచే వేదమంత్రో చరణాల మధ్య శాస్త్రోక్తంగా గోదాదేవి కల్యాణంలో విశ్వక్సేన ఆరాధన, వాసుదేవ పుణ్యా వచనం, మధుపర్కం,మంగళాష్టకాలు, కన్యాదానం,జిలకర బెల్లం,మహా సంకల్ప పఠనం,మాంగల్య ధారణ,తలంబ్రాలు వేద ఆశీర్వచనం వేదమంత్రచరణల మధ్య చేశారు. పాల్గొన్న దంపతులకు శీఘ్ర కళ్యాణం, కోరిన కోరికలు గోదామాత ఆశీర్వాదంతో నెరవేరుతాయి అని అన్నారు. గోదా రంగనాయక స్వామి వార్లకు సమర్పించిన తలంబ్రాలు భక్తులకు పంపిణీ చేశారు. కళ్యాణం లోపాల్గొన్న భక్తులందరికీ రాఘవేంద్ర కాలనీకి చెందిన కోలాటం మహిళా సభ్యులు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కందాడై శ్రీనివాస ఆచార్యులు, తిరుమల కిరణ్, వంగిపురం శ్రావణ్, గోపాలచార్యులు,చక్రవర్తి శ్రీనివాసచార్యులు,విజయ రాఘవాచార్యులు,సాయికీర్తన,సత్యలక్ష్మి,నంద కిషోర్,శరత్ కుమార్ ,రాఘవేంద్ర కాలనీవాసులు, కోలాటం మహిళా సభ్యులు, భక్తులు, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు


## నాగర్‌కర్నూల్ లో ఎమ్మెల్యే పర్యటన



**నాగర్‌కర్నూల్, జనవరి 13 (నిజాయితి) :** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని 8వ వార్డులో స్థానిక ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా వార్డులోని పలు ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే , స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వార్డులోని పర్యటించి, ఇటీవల పూర్తయిన నూతన రహదారులు మరియు డ్రైనేజీ పనులను పరిశీలించారు. అనంతరం రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలు దెబ్బతిన్న పరిస్థితిని గమనించిన ఎమ్మెల్యే, తక్షణమే రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా నాణ్యమైన పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రతి వార్డులో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేస్తామని ఎమ్మెల్యే డా. రాజేష్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్ , మున్సిపల్ అధికారులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మినిస్ట్రీయల్ ఫోరం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం...

## వైద్య ఆరోగ్యశాఖ మినిస్ట్రియల్ ఫోరం క్యాలెండర్ ఆవిష్కరణ.....




**నాగర్‌కర్నూల్, జనవరి 12(నిజాయితి) :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మినిస్ట్రీయల్ ఫోరం 2026 క్యాలెండర్ ఆవిష్కరణను సమీకృత భవనంలో జిల్లా కలెక్టర్ బడావత్ సంతోష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే.రవికుమార్ మినిస్ట్రీయల్ ఫోరం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సుదర్శన్, విజేందర్ సంయుక్తంగా క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. మినిస్ట్రియల్ ఫోరం నూతన కమిటీ మంగళవారం నాడు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేశారు.నూతన కమిటీ రెండు సంవత్సరాల పాటు సంఘ కార్యక్రమాలు ఉద్యోగుల సమస్యల పరిష్కారం దిశగా పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు భావాండ్ల వెంకటేష్ కార్యదర్శి షర్ఫుద్దీన్, డిఎన్జీవో వివిధ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు, ఫోరం కమిటీ సభ్యులు నదీమ్, భరత్,చెన్న కేశవ్, పి.కృష్ణయ్య,నాగయ్య, అవనిజా, భాగ్యలక్ష్మి, పార్వతమ్మ, కళ్యాణ్, జిల్లా ఫార్మసీ ఆఫీసర్ సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# క్లాస్‌మేట్ క్లబ్ 365 రోజుల కార్యక్రమంలో 13వ రోజు

**కొండ్రావుపల్లి, జనవరి 13 (నిజాయితి) :** 13వ రోజుక్లాస్‌మేట్ క్లబ్ 365 రోజుల కార్యక్రమంలో 13వ రోజుగా, అంతరిక్షంలో తొలిసారిగా అడుగుపెట్టిన తెలుగు వ్యక్తి రాకేష్ శర్మ జయంతి కార్యక్రమాన్ని జడ్పీహెచ్ఎస్ కొండ్రావుపల్లిలో విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో: విద్యార్థులకు అంతరిక్ష విజ్ఞానం గురించి ఎస్సే రైటింగ్ మరియు క్విజ్ పోటీలు జరిగాయి. మొదటి, రెండవ తరగతుల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. పాఠశాల విద్యార్థులందరికీ ఎగ్జామ్ ప్యాడ్స్ పంచడం జరిగింది. అమూల్య సహకారం అందించిన బలరాం సరితకి క్లాస్‌మేట్ క్లబ్ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. కొండ్రావుపల్లి సర్పంచ్ ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థులకు గణితం & అంతరిక్ష విజ్ఞానం గురించి అవగాహన కల్పించారు. “బాగా చదువుకొని ఉన్నత స్థానాలు పొందాలి“ అని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమం క్లాస్‌మేట్ క్లబ్ వ్యవస్థాపకులు వాసా రాఘవేందర్ గారి పర్యవేక్షణలో నిర్వహించబడింది






# మెంగారం గ్రామ శివారులో చిరుత సంచారం..



**కామారెడ్డి, జనవరి 13 (నిజాయితి) :** కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండలం మెంగారం గ్రామ శివారులో చిరుత సంచరిస్తూ వాహన దారులకు కనిపించడంతో ద్విచక్ర వాహనదారులు భయాందోళనలకు గురవుతున్నారు. గత నెల రోజుల వ్యవధిలో ఎల్లారెడ్డి కామారెడ్డి ప్రధాన రహదారిపై పలుమార్లు చిరుత సంచరిస్తూ వాహనదారులకు కనిపించడంతో సెల్ ఫోన్ లో వీడియోలు తీసి రాత్రి పూట అటుగా ప్రయాణించే వాహనదారులను అప్రమత్తత చేసినట్టు తెలిపారు. మంగళవారం తెల్లవారుజామున ఎల్లారెడ్డి నుండి లింగంపేట్ వైపు కారులో వస్తున్న సమయంలో మెంగారం గ్రామ శివారులో కేకే వై ప్రధాన రహదారిపై చిరుత మళ్లీ కనిపించినట్లు ప్రయాణికులు తెలిపారు. ఇటీవల కాలంలో తరచుగా చిరుతలు ప్రధాన రహదారిపై సంచరించడంతో రాత్రి సమయంలో ద్విచక్ర వాహనాలపై ప్రయాణించడానికి వాహనదారులు భయపడుతున్నారు. గత కొన్ని రోజులుగా మండలంలోని మెంగారం గ్రామ శివారులో, గాంధీనగర్, కంచు మల్ కొండాపూర్, కోమటిపల్లి గ్రామ శివారులో చిరుజల సంచారం పెరిగినట్లు గ్రామీణ ప్రజల వెల్లడించారు. చిరుతల నుండి ప్రమాదం పొంచి ఉన్నట్లు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. అటవీశాఖ అధికారులు చిరుతలు రహదారుల పైకి రాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**బెంబర్ గ్రామ శివారులో దూడపై చిరుత దాడి**

తానూర్ మండలంలోని బెంబర గ్రామ శివారులో చిరుత పులి దాడి కలకలం సృష్టించింది. గ్రామ శివారులోని తన పొలం వద్ద రైతు ప్యాదేకర్ దేవురావు ఆవు దూడను కట్టేసి ఇంటికి వెళ్లారు. మంగళవారం తెల్లవారుజామున పాలు పితకడానికి వెళ్లగా, రాత్రి సమయంలో చిరుత పులి దాడి చేసి ఆవు దూడ చంపేసినట్లు గుర్తించారు. ఈ ఘటనతో స్థానిక రైతులు, గ్రామస్తులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. అడవికి సమీపంలో ఉన్న పొలాల్లోకి వెళ్లాలంటేనే జనం వణికిపోతున్నారు. అటవీశాఖ అధికారులు వెంటనే స్పందించి చిరుతను పట్టుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# అధికారుల నిర్లక్షం వల్ల గల్లంతైన లోడ్ బండి

## బిల్లుల కోసం పడిగాపులు కాస్తున్న రైతులు



**అలంపూర్, జనవరి 13 (నిజాయితి) :** అలంపూర్ మొక్కజొన్న కొనుగోలు కేంద్రంలో గత డిసెంబర్ 21 న మూడు లారీలకు మొక్కజొన్న బస్తాలు (సుమారు 655 బస్తాలు, 30 టన్నులు, విలువ రూ. 7-8 లక్షలు) లోడ్ చేశారు. ట్రాన్స్‌పోర్టు ఏజెన్సీ నుంచి వచ్చిన రెండు లారీలతో పాటు ఒక గుర్తించలేని లారీని కూడా అధికారులు లోడ్ చేసి పంపారు. డ్రైవర్ పేరు, లారీ నంబర్, మొబైల్ నంబర్ ఏవీ నమోదు చేయకపోవడంతో నిర్లక్ష్యం బయటపడింది.రెండు లారీలు వీకేర్ గోదాంకు చేరుకున్నా, మూడో లారీ ఉడాయించింది. బిల్లులు రాకపోవడంతో రైతులు అధికారులను సంప్రదించగా, ట్రాన్స్‌పోర్టు ఏజెన్సీ రెండు లారీలు మాత్రమే పంపామని తెలిపింది. పోలీసులు దర్యాప్తు చేపట్టి, అలంపూర్, చౌరాస్తా, టోల్ ప్లాజాల్లో సీసీ కెమెరా ఫుటేజీలు పరిశీలించారు కానీ ఆచూకీ లేదు.రైతులు బాధ్యత ప్రభుత్వదేనని, బిల్లులు చెల్లించాలని కోరుతున్నారు. అలంపూర్ ఎస్ఐ రామకృష్ణ దర్యాప్తు జరుగుతోందని తెలిపారు

### ఉప్పల్లో ఎఎస్ఐకి మాంజా తగిలి

# మెడకు తీవ్ర గాయాం



**ఉప్పల్, జనవరి 13 (నిజాయితి) :** నల్లకుంట పిఎస్‌లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ నాగరాజు మాంజాతో గాయపడ్డారు. ఎగ్జిబిషన్ డ్యూటీ కోసం ఉప్పల్లోని తన ఇంటి నుంచి బయలుదేరిన సమయంలో ఈ ఘటన జరిగింది. ఉప్పల్ పిఎస్ పరిధిలోని సౌత్ స్వరూప్ నగర్ వద్ద సాయంత్రం మాంజా ఆయన మెడకు చుట్టుకుని గొంతుకు తీవ్ర గాయామైంది. వెంటనే ఆయనను ఎల్బీనగర్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

# బీఆర్ యస్ పై మంత్రి పొంగులేటి ఫైర్ .. పిచ్చి ప్రేలాపనలు మానుకోవాలి



**ఖమ్మం, జనవరి 13 (నిజాయితి) :** బీఆర్ యస్ నాయకులకు ఒళ్ళంతా విషమేనని ,ప్రజలు కర్రుకాల్చి వాతపెట్టిన ఇంకా వారికీ బుద్ధిరాలేదని ఇదే తీరు కొనసాగితే మళ్ళీ వాతలు పెట్టడం ఖాయమని రాష్ట్ర రెవెన్యూ , గృహనిర్మాణ ,సమాచారశాఖమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లి ,అశ్వారావుపేట నియోజకవర్గాల్లో ఇటీవల పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచుల సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ బీఆర్ యస్ నాయకుల తీరుపై నిప్పులు చెరిగారు ..

అసెంబ్లీ, పార్లమెంట్, పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు ఇప్పటికే కర్రుకాల్చి వాత పెట్టినా.. గత పాలకులకు ఇంకా జ్ఞానం రాలేదు. ఒళ్లంతా విషం నింపుకొని రోడ్ల మీద కారుకూతలు కూస్తున్న ఆనాటి ‘ప్రభువుల’కు రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో నాలుగోసారి వాత తప్పదని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం అశ్వారావుపేటలోని శ్రీశ్రీ ఫంక్షన్ హాల్లో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ మద్దతుదారులైన 60 మంది సర్పంచుల సన్మాన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూడ పదేళ్ల పాలనలో పేదవాడికి ఇల్లు కట్టించాలనే జ్ఞానం కూడా లేని అప్పటి పాలకులు, ఇప్పుడు అధికారం పోయిందన్న అక్కసుతో సోల్లు వాగుడు వాగుతున్నారని మండిపడ్డారు. పదేళ్లలో నియోజకవర్గానికి కనీసం 10 ఇళ్లు కూడా ఇవ్వని వారు ఇప్పుడు తమ ప్రజా ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గుచేటు అని ఎద్దేవా చేశారు. ఇప్పటికే మూడుసార్లు చెంప చెళ్లమనిపించిన ప్రజలు, మున్సిపల్ ఎన్నికల్లోనూ అదే తీర్పును పునరావృతం చేస్తారని ధీమా వ్యక్తం చేశారు.అశ్వారావుపేట గిరిజన ప్రాంతంపై ప్రత్యేక శ్రద్ధతో తమ ప్రభుత్వం ఇక్కడకు 4,500 ఇందిరమ్మ ఇళ్లను కేటాయించిందని, ఇది గిరిజన ప్రాంత అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందనడానికి నిదర్శనమని పేర్కొన్నారు. అలాగే మేడారం జాతరను 200 ఏళ్ల వరకు చెక్కుచెదరని రీతిలో అద్భుతమైన రాతి కట్టడాలతో పునరుద్ధరిస్తున్నట్లు వెల్లడించారు. ఇదే క్రమంలో కొత్తగా ఎన్నికైన సర్పంచులకు ఆయన దిశానిర్దేశం చేశారు. ప్రజలను ఎక్కడా ఇబ్బంది పెట్టకుండా, గ్రామాల్లో నిస్వార్థంగా సేవ చేస్తూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని సర్పంచులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న తదితరులు పాల్గొని ప్రసంగించారు.

సత్తుపల్లిలో 81 మంది నూతన సర్పంచులకు ఘన సన్మానం

పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన బీఆర్ఎస్ నేతలు, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా తీరు మార్చుకోకుండా పిచ్చి కుక్కల్లా మాట్లాడుతున్నారని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మంగళవారం సత్తుపల్లిలోని రాణి సెలబ్రేషన్స్ కన్వెన్షన్ హాల్లో ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ అధ్యక్షతన జరిగిన 81 మంది సర్పంచుల ఆత్మీయ సమ్మేళనం, సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

**గులాబీ నేతలకు మైండ్ బ్లాక్ అయ్యింది**

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మొన్నటి పంచాయతీ ఎన్నికల ఫలితాలు చూశాక బీఆర్ఎస్ నాయకులకు మైండ్ బ్లాక్ అయ్యింది. ఓటమిని జీర్ణించుకోలేక నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు. రోడ్డు మీద పిచ్చి కుక్క కరిస్తే ఎలా పిచ్చెక్కినట్లు వాగుతారో.. అదే పద్ధతిలో గత పదేళ్లు పాలించిన వారు బ్లఫ్ చేస్తున్నారు. 10 మంది సర్పంచులను గెలిపించుకుని, కార్యకర్తలందరినీ నిలబెట్టి మేమే గెలిచామని చెప్పుకోవడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు.

**మున్సిపల్ ఎన్నికల్లోనూ అదే గతి!**

గతంలో ఎన్నికల ఫలితాలను సెమీఫైనల్స్‌గా అభివర్ణించిన మాజీ మంత్రులపై పొంగులేటి నిప్పులు చెరిగారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 69 శాతం సీట్లు గెలిచి కాంగ్రెస్ తన జైత్రయాత్రను చాటింది. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఇది 80 శాతానికి మించినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. రాష్ట్రాన్ని అగ్నిగుండం చేస్తామన్న హెచ్చరికలు ప్రజల ముందు సాగవు. గతంలో అశాస్త్రీయంగా చేసిన జిల్లాల విభజనను సరిచేసి, శాస్త్రీయంగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. రక్తాన్ని చెమటగా మార్చి కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేసిన ప్రతి కార్యకర్తను పొట్టలో పెట్టుకుని కాపాడుకుంటామని భరోసా ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే ఈ విజయానికి నాంది అని పేర్కొన్నారు.

అసెంబ్లీ, పార్లమెంట్, పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు ఇప్పటికే కర్రుకాల్చి వాత పెట్టినా.. గత పాలకులకు ఇంకా జ్ఞానం రాలేదు. ఒళ్లంతా విషం నింపుకొని రోడ్ల మీద కారుకూతలు కూస్తున్న ఆనాటి ‘ప్రభువుల’కు రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో నాలుగోసారి వాత తప్పదని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం అశ్వారావుపేటలోని శ్రీశ్రీ ఫంక్షన్ హాల్లో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ మద్దతుదారులైన 60 మంది సర్పంచుల సన్మాన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూడ పదేళ్ల పాలనలో పేదవాడికి ఇల్లు కట్టించాలనే జ్ఞానం కూడా లేని అప్పటి పాలకులు, ఇప్పుడు అధికారం పోయిందన్న అక్కసుతో సోల్లు వాగుడు వాగుతున్నారని మండిపడ్డారు. పదేళ్లలో నియోజకవర్గానికి కనీసం 10 ఇళ్లు కూడా ఇవ్వని వారు ఇప్పుడు తమ ప్రజా ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గుచేటు అని ఎద్దేవా చేశారు. ఇప్పటికే మూడుసార్లు చెంప చెళ్లమనిపించిన ప్రజలు, మున్సిపల్ ఎన్నికల్లోనూ అదే తీర్పును పునరావృతం చేస్తారని ధీమా వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, మండల పార్టీ అధ్యక్షులు, వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

**అభివృద్ధి సంక్షేమాలకు సమ ప్రాధాన్యత : మంత్రి పొంగులేటి**

**అశ్వారావుపేట :** అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమాన ప్రాధాన్యతతో అమలు చేస్తూ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తో కలిసి మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో నగరాభివృద్ధి నిధుల ద్వారా రూ.1.50 కోట్లతో మున్సిపల్ మార్కెట్ భవనం, పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే రూ.7 కోట్ల వ్యయంతో నిర్మించనున్న మున్సిపాలిటీ కార్యాలయ భవనానికి కూడా శంకుస్థాపన చేశారు. దమ్మపేట గ్రామంలో సెంట్రల్ లైటింగ్ వ్యవస్థను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకుందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ముందుకెళ్తోందన్నారు. సమ్మక్క సారలమ్మ మహాజాతర ఈ నెల 28 నుంచి 31 వరకు నాలుగు రోజుల పాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. కాకతీయుల కాలం నాటి నిర్మాణ శైలిని అనుసరిస్తూ మేడారం ఆలయాన్ని రాతి నిర్మాణాలతో అభివృద్ధి చేస్తున్నామని, ఇవి మరో 200 సంవత్సరాలు నిలిచేలా రూపకల్పన చేసినట్లు చెప్పారు. ఈ నెల 18న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడారం పర్యటనకు రానుండగా, 19న అభివృద్ధి పనులను అధికారికంగా ప్రారంభించనున్నట్లు మంత్రి వెల్లడించారు

# ప్రతి కుక్క కాటుకు భారీ జరిమానా



**ఢిల్లీ, జనవరి 13 (నిజాయితి) :** కుక్కల బెడదను అరికట్టలేని రాష్ట్రాలపై భారీ జరిమానాలు విధిస్తామని సుప్రీం కోర్టు మంగళవారం హెచ్చరించింది. వీధి కుక్కల అంశంపై సుప్రీం కోర్టు మరోసారి కీలక వ్యాఖ్యలు చేసింది. ప్రతికుక్క కాటుకు పరిహారం చెల్లించాల్సిందేనని స్పష్టం చేసింది. కుక్క కరిచిన ప్రభావం బాధిత వ్యక్తిపై జీవిత కాలం ఉంటుందని పేర్కొంది. ఈ సందర్భంగా వీధి కుక్కలకు ఆహారం పెడుతున్న వారిపైనా కోర్టు అసహనం వ్యక్తం చేసింది. “ ఏదైనా సంస్థ ఆహారం పెడుతున్న కుక్కల దాడిలో ఓ చిన్నారి మరణిస్తే , అప్పుడు ఆ ప్రాణనష్టానికి ఆ సంస్థ బాధ్యత వహించదా ? అని ప్రశ్నించింది. అందుకనే వీధి కుక్కల బెడదను నివారించడానికి రాష్ట్రాలు తగిన చర్యలు చేపట్టాలి. లేదంటే ప్రతి కుక్క కాటుకు , కుక్కల దాడిలో జరిగిన ప్రతి మరణానికి గానూ ఆయా రాష్ట్రాలపై మేం నిర్దేశించిన భారీ పరిహారాలను చెల్లించాలి ”అని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. ఇక వీధి కుక్కలకు ఆహారం పెట్టేవారి గురించి మాట్లాడుతూ “ మీకు శునకాలపై అంత ప్రేమ ఉంటే, వాటిని మీ ఇంటికి తీసుకెళ్లి పెంచుకోండి. వీధి కుక్కల సమస్య భావోద్వేగభరిత అంశమని అంటున్నారు. మీ భావోద్వేగం కేవలం కుక్కల పైన మాత్రమేనా ? మేం మనుషుల గురించి కూడా సమానంగా ఆందోళన చెందుతున్నాం. కుక్కలు వీధుల్లో తిరుగుతూ ప్రజలను భయపెట్టే పరిస్థితిని మేం ఆమోదించబోం ” అని ధర్మాసనం వెల్లడించింది.

# ఉత్తర భారతాన్ని వణికిస్తున్న చలి

**ఢిల్లీ, జనవరి 13 (నిజాయితి) :** ఉత్తర భారతాన్ని చలిపులి వణికిస్తోంది. దేశ రాజధాని ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్,హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, హర్యానా, మధ్యప్రదేశ్, హర్యానా సహా అనేక రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోయాయి. ఢిల్లీలో ఈ సీజన్ లోనే అత్యంత కనిష్టానికి ఉష్ణోగ్రతలు దిగజారాయి. మంగళవారం ఉదయం రాజధానిలో ఉష్ణోగ్రతలు 3 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి. ఈ శీతాకాలంలో ఇదే అతి కనిష్ట ఉష్ణోగ్రత. దీంతో చలి తీవ్రతకు ప్రజలు గజగజ వణికిపోతున్నారు. చలి మంటలు వేసుకొని ఉపశమనం పొందుతున్నారు. మరోవైపు ఉత్తరాది రాష్ట్రాలకు భారత వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. తీవ్రమైన చలిగాలులు, దట్టమైన పొగమంచు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. మరోవైపు ఢిల్లీలో వాయు కాలుష్యం కూడా తీవ్రంగానే ఉంది. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ప్రకారం మంగళవారం ఉదయం ఢిల్లీలో ఏక్యూఐ స్థాయిలు వెరీపూర్ కేటగిరీ (337) గా నమోదయ్యాయి.

# అమరావతి అభివృద్ధిలో మరో కీలక అడుగు కొత్త పనులకు గ్రీన్ సిగ్నల్

**అమరావతి, జనవరి13 :** అమరావతిలో పలు ప్రాజెక్టులకు ల్యాండ్ పూలింగ్ జరుగుతోందని ఏపీ పురపాలక శాఖ మంత్రి నారాయణ వ్యాఖ్యానించారు. అమరావతి మండలంలోని 3 గ్రామాల్లో మొదటి రోజే 1000 ఎకరాలు పూలింగ్‌కు ఇచ్చారని పేర్కొన్నారు. అంటే మూడు గ్రామాల్లో 25 శాతం ల్యాండ్ పూలింగ్ పూర్తైందని చెప్పుకొచ్చారు. అమరావతి మండలం కర్లపూడిలో మంగళవారం రోడ్డు పనులకు మంత్రి నారాయణ, ఎమ్మెల్యే బాష్యం ప్రవీణ్ శంకుస్థాపన చేశారు. నిన్న ల్యాండ్ పూలింగ్ ప్రారంభానికి వెళ్లిన మంత్రిని రోడ్డు వేయాలని రైతులు కోరారు. రైతులు అడిగిన వెంటనే రోడ్డు నిర్మాణానికి అంచనాలు సిద్ధం చేయించి.. కాంట్రాక్ట్ సంస్థకు పనులు అప్పగించారు. కర్లపూడి నుంచి అనంతవరం వరకు.. 2.9 కిలోమీటర్ల రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. వారం రోజుల్లో రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని కాంట్రాక్ట్ సంస్థకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు.స్పోర్ట్స్ సిటీ అవసరం.భూములిచ్చిన రైతులను తాను



ప్రత్యేకంగా అభినందిస్తున్నానని అన్నారు. ఎమ్మెల్యే ప్రవీణ్ దగ్గరుండి రైతులను ఒప్పిస్తున్నారని తెలిపారు. అమరావతి అభివృద్ధి జరగాలంటే ఇన్నర్ రింగ్ రోడ్డు, ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీ అవసరమని చెప్పుకొచ్చారు. నెల రోజుల్లోగా 80 శాతం భూమి ల్యాండ్ పూలింగ్ ద్వారా తీసుకుంటానని ఎమ్మెల్యే ప్రవీణ్ చెప్పారని అన్నారు. 80 శాతం పూలింగ్ పూర్తి కాగానే మాస్టర్ ప్లాన్ డిజైన్ చేసి, టెండర్లు పిలుస్తామని వెల్లడించారు. రైతులకు ఇచ్చే ప్లాట్‌లలో ముందుగా రెండు వరుసల రోడ్డు పూర్తి చేస్తామని తెలిపారు. కర్లపూడిలో 3.9 కిలోమీటర్ల రోడ్డు బాగోలేదని నిన్న గ్రామ సభలో అడిగారని అన్నారు. వెంటనే రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశామని.. వీలైనంత త్వరగా పనులు పూర్తి చేస్తామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

# ప్రభుత్వ లాంఛనాలతో గుండ అప్పల సూర్యనారాయణ అంత్యక్రియలు



**శ్రీకాకుళం, జనవరి 13 :** మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నాయకులు గుండ అప్పల సూర్యనారాయణ తుదిశ్వాస విడిచారు. తలకు గాయం కావడంతో చికిత్స పొందుతూ ఆయన సోమవారం కన్నుమూశారు. ఆ మృతిపై ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ అంత్యక్రియలను ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు.అంత్యక్రియలకు హాజరు కావాలి.సూర్యనారాయణ అంత్యక్రియలకు టీడీపీ నుంచి మంత్రులు, ఎమ్మెల్యేలు, నేతలు హాజరు కావాలని సీఎం ఆదేశించారు. ఈ క్రమంలోనే వారి కుటుంబ సభ్యులతో ఫోన్‌లో మాట్లాడి పరామర్శించారు సీఎం చంద్రబాబు. ఈ సందర్భంగా సూర్యనారాయణతో తనకు ఉన్న అనుబంధాన్ని సీఎం గుర్తు చేసుకున్నారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన్నా.. ఎప్పుడూ ఆయన సాధారణ జీవితం గడిపారని కొనియాడారు. నిజాయితీగా ఎంతో ఆదర్శవంతమైన రాజకీయాలు చేసిన సూర్యనారాయణ అందరికీ ఆదర్శమని కీర్తించారు. టీడీపీకి సూర్యనారాయణ చేసిన సేవలు ఎప్పుడూ మరిచిపోమని, వారి కుటుంబంపై తనకు అత్యున్నత గౌరవం ఉందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# పండగపూట ప్రయాణికులకు శుభవార్త చెప్పిన ప్రభుత్వం

**విశాఖపట్నం :** ఫ్రీ బస్సు, ఆర్టీసీ ఛార్జీలపై కీలక ప్రకటన సంక్రాంతి పండుగ వేళ సొంతూళ్లకు ప్రయాణమైన వారికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. పండుగ వేళ ఆర్టీసీ ఛార్జీల పెంపు లేదని, అలాగే మహిళల కోసం తీసుకువచ్చిన ఉచిత ప్రయాణ సౌకర్యం యథవిధిగా కొనసాగుతుందని ఏపీ రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రకటించారు. ఈ ఏడాది అదనపు ఛార్జీల భారం ఉండబోదని ఆయన స్పష్టం చేశారు. రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రైవేట్ బస్సులు అక్రమంగా ఛార్జీలు పెంచితే కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే ఆ బస్సులను సీజ్ చేస్తామని హెచ్చరించారు.ఈ సంవత్సరం సంక్రాంతి పండుగ సందర్భంగా సొంత ఊళ్లకు వెళ్లే ప్రయాణికులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరఫున పండుగ కానుకగా ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు మంత్రి రాంప్రసాద్ రెడ్డి ప్రకటించారు. దీని ప్రకారం, ఈ సంవత్సరం సంక్రాంతి పండగ సందర్భంగా.. ఆర్టీసీ ఛార్జీల్లో ఎటువంటి పెంపు ఉండబోదని ఆయన స్పష్టం చేశారు. ప్రైవేట్ బస్సులు కూడా అక్రమంగా అధిక ఛార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



నిబంధనలు ఉల్లంఘించే ప్రైవేటు ట్రావెల్స్ బస్సులను సీజ్ చేస్తామని తెలిపారు. సొంత, ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణించే వారు జాగ్రత్తగా, క్షేమంగా తమ ఊళ్లకు చేరుకోవాలని మంత్రి ఆకాంక్షించారు.సంక్రాంతి పండుగ రద్దీ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అదనపు బస్సులను అందుబాటులోకి తీసుకువచ్చింది. మహిళలకు కల్పిస్తున్న ఉచిత బస్సు ప్రయాణంపై ఈ రద్దీ ప్రభావం పడకుండా ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకుంటోంది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం యథవిధిగా కొనసాగుతుందని మంత్రి స్పష్టం చేశారు. ప్రైవేటు ట్రావెల్స్ దోపిడీపై వస్తున్న వార్తల నేపథ్యంలో, వాటిని అరికట్టేందుకు ఇప్పటికే అధికారులు రంగంలోకి దిగి తనిఖీలు నిర్వహిస్తున్నారు. ప్రైవేటు ట్రావెల్స్ ఛార్జీలు పెంచితే ఫిర్యాదు చేయడానికి ప్రత్యేక టోల్ ఫ్రీ నంబర్‌ను కూడా అందుబాటులోకి తెచ్చారు. దీనివల్ల ఈసారి ఏపీలో ప్రయాణికులకు సంక్రాంతి ప్రయాణ ఇబ్బందులు తప్పుతాయని అధికారులు అభిప్రాయపడుతున్నారు.సంక్రాంతి రద్దీ నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే కూడా ప్రయాణికులకు శుభవార్త చెప్పింది. ప్రయాణికుల సౌకర్యార్థం 12 జన్‌సాధారణ ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసింది. ఇవి విజయవాడ – విశాఖపట్నం రూట్‌లో నడవనున్నాయి. ఈ ప్రత్యేక రైళ్లు జనవరి 15వ తేదీ మినహా, జనవరి 12 నుంచి 18వ తేదీ వరకు ప్రయాణికులకు అందుబాటులో ఉంటాయి. ఈ రైళ్లలో ప్రయాణించడానికి ముందస్తు రిజర్వేషన్ అవసరం లేదు. రైల్వే శాఖ తీసుకున్న ఈ నిర్ణయంతో సాధారణ ప్రయాణికులకు పెద్ద ఊరట లభించనుంది.

# దుర్గమ్మ భక్తులకు గుడ్‌న్యూస్ ఇక నుంచి ఆన్‌లైన్ ద్వారా సేవలు

**విజయవాడ, జనవరి13 :** ఇంద్రకీలాద్రి కనకదుర్గమ్మ ఆలయానికి వచ్చే భక్తులకు మరింత సౌకర్యం కల్పించే దిశగా దేవాదాయ శాఖ మరో కీలక నిర్ణయం తీసుకుంది. భక్తుల కోసం ఆన్‌లైన్ సేవలను అధికారికంగా ప్రారంభించింది. దర్శన టిక్కెట్లు, సేవా పూజలు, ప్రసాదం, వసతి గదుల బుకింగ్ వంటి అనేక సేవలను ఇకపై ఆన్‌లైన్ ద్వారా పొందవచ్చని తెలిపింది. క్యూలైన్లలో వేచి ఉండే సమయాన్ని తగ్గించడమే లక్ష్యంగా ఈ డిజిటల్ సేవలను ప్రవేశపెట్టినట్లు దేవాదాయ



శాఖ పేర్కొంది. నగదు రహిత చెల్లింపులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఏపీ ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టిందని వెల్లడించింది. 'మన మిత్ర' వాట్సాప్ సేవలు ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. వాట్సాప్ నంబర్ 9552300009ను వినియోగించుకోవాలని సూచించింది. దర్శనం, ప్రసాదం, పూజా సేవల వివరాలు వాట్సాప్ ద్వారా అందుబాటులో ఉంటాయని తెలిపింది. అధికారిక వెబ్‌సైట్ ద్వారా ముందస్తు బుకింగ్ సౌకర్యం కల్పిస్తున్నట్లు వెల్లడించింది. భక్తులు తమకు కావాల్సిన సంప్రదించాలని సూచించింది.శీఘ్ర దర్శనం, ప్రత్యేక దర్శనం టిక్కెట్లు ఆన్‌లైన్‌లో లభ్యమవుతాయని వెల్లడించింది .ఆర్జిత సేవలు.అమ్మవారికి నిర్వహించే ఆర్జిత సేవలు ఆన్‌లైన్ బుకింగ్ ద్వారా పొందవచ్చని చెప్పుకొచ్చింది. దేవస్థాన వసతి గదుల కేటాయింపు ఆన్‌లైన్ ద్వారా బుక్ చేసుకోవచ్చని తెలిపింది. ఇంద్రకీలాద్రి ప్రాంగణంలో ప్రత్యేక డిజిటల్ కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొంది. ఞ= కోడ్, కార్డ్, నెట్ బ్యాంకింగ్ ద్వారా చెల్లింపుల సౌకర్యం కల్పిస్తున్నట్లు స్పష్టం చేసింది. దళారులను నమ్మవద్దని దేవస్థానం అధికారులు హెచ్చరించారు. ప్రభుత్వం కల్పించిన అధికారిక సేవలనే వినియోగించుకోవాలని దేవస్థానం అధికారులు విజ్ఞప్తి చేశారు.

# ఇస్రో PSLV-C62 ప్రయోగం విఫలం కారణాలు చెప్పిన మాజీ ఇస్రో ఇంజనీర్


**శ్రీహరికోట:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) 2026 సంవత్సరాన్ని భారీ ప్రయోగంతో ప్రారంభించింది. జనవరి 12న శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుండి 'వర్క్‌హార్స్‌'గా పిలవబడే పీఎస్ఎల్వీ (ఞూా౦-జ62) రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. దేశ రక్షణ, వ్యవసాయం మరియు విపత్తు నిర్వహణ కోసం రూపొందించిన 'అన్వేష' ఉపగ్రహంతో పాటు నేపాల్, థయిలాండ్ వంటి దేశాలకు చెందిన మరో 15 చిన్న ఉపగ్రహాలను ఇది మోసుకెళ్లింది. అయితే, అందరూ ఊహించినట్లుగా ఈ ప్రయోగం విజయవంతం కాలేదు.అసలేం జరిగింది?రాకెట్ ప్రయాణం మొదటి రెండు దశల్లో అత్యంత సాఫీగా సాగింది. కానీ, మూడవ దశ చివరిలో ఊహించని సాంకేతిక సమస్య ఎదురైంది. ఉపగ్రహాలను సరైన కక్ష్యలోకి నెట్టాల్సిన మూడవ దశ ఇంజిన్ పనితీరులో తేడా రావడంతో రాకెట్ తన దారి తప్పింది. అంతరిక్షంలో ఏదైనా వస్తువు భూమి చుట్టూ తిరగాలంటే దానికి ఒక నిర్దిష్టమైన వేగం (సెకనుకు సుమారు 7.6 కి.మీ) ఉండాలి. కానీ ఈ ప్రయోగంలో రాకెట్ ఆ వేగాన్ని అందుకోలేకపోయింది.ఖచ్చితమైన వేగం ఎరియు



దిశను అందుకోకపోవడంతో, ఉపగ్రహాలు కక్ష్యలోకి చేరడానికి బదులుగా తిరిగి భూమి వైపు ప్రయాణించాయి. భూ వాతావరణంలోకి తిరిగి ప్రవేశించే క్రమంలో గాలితో కలిగే ఘర్షణ వల్ల ఏర్పడిన విపరీతమైన వేడికి (వేల డిగ్రీల ఉష్ణోగ్రత) ఆ ఉపగ్రహాలన్నీ ఆకాశంలోనే కాలిపోయాయి. వీటి అవశేషాలు ఎవరికీ హాని కలగకుండా సముద్రంలో పడిపోయి ఉండవచ్చని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఎదురుదెబ్బల నుంచి నేర్చుకునే ఇస్రోపీఎస్ఎల్వీ రాకెట్ చరిత్రలో ఇది నాలుగో వైఫల్యం మాత్రమే. అయితే 2025లో జరిగిన ప్రయోగం (జ61) కూడా ఇంచుమించు ఇలాంటి కారణంతోనే విఫలం కావడం ఆందోళన కలిగించే అంశం. రాకెట్ నాజిల్ లో సమస్య ఉందా లేక ఒత్తిడిలో తేడా వచ్చిందా అన్న కోణంలో ఇస్రో శాస్త్రవేత్తలు ఇప్పటికే విచారణ ప్రారంభించారుఅంతరిక్ష ప్రయోగాలు అత్యంత కఠినమైనవిక చిన్న పొరపాటు జరిగినా మొత్తం మిషన్ విఫలమవుతుంది. అయినప్పటికీ, ఇస్రోకు ఇలాంటి ఎదురుదెబ్బల నుండి పాఠాలు నేర్చుకుని, రెట్టింపు ఉత్సాహంతో తిరిగి వచ్చే అద్భుతమైన చరిత్ర ఉంది. త్వరలోనే లోపాలను సరిదిద్దుకుని భారత్ అంతరిక్ష రంగంలో మరిన్ని విజయాలు సాధిస్తుందని ఆశిద్దాం.

# బీ అలర్ట్.. ఆ ప్లాట్లు కొన్నవారికి రెరా వార్నింగ్!


**అమరావతి, జనవరి 13:** ఆంధ్రప్రదేశ్ రెరా (రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథరిటీ) వెంచర్ డెవలపర్లకు, ప్లాట్ల కొనుగోలుదారులకు కీలక సూచనలు చేసింది. రెరాలో ఇప్పటి వరకు నిర్మాణదారులు, డెవలపర్లు, కొనుగోలుదారులు వారి ప్రాజెక్టులను నమోదు చేసుకోకపోతే వెంటనే నమోదు చేసుకోవాలని ఏపీ రెరా ఛైర్మన్ శివారెడ్డి సూచించారు.రెరా




అనుమతి లేని వెంచర్‌లో ప్లాట్లు, ఫ్లాట్‌లు కొని వినియోగదారులు నష్టపోవద్దని సూచించారు. 2019లో ప్రభుత్వం మారడం, కరోనా పరిణామాల వల్ల చాలా మంది నిర్మాణదారులు, డెవలపర్లు, కొనుగోలుదారులు రెరాలో వారి ప్రాజెక్టులను నమోదు చేసుకోలేదని అన్నారు. అలాంటివారికి మార్చి 31 వరకు అవకాశం కల్పించామని తెలిపారు. క్వార్టర్లీ అప్డేట్స్ సకాలంలో దాఖలు చేయని డెవలపర్లకు కూడా 50 శాతం పెనాల్టీపై దాఖలు చేసే అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు.అథరిటీలో తమ ప్రాజెక్టులను నమోదు చేసుకోని వారు కనీసం ప్రకటనలు ఇవ్వడం గానీ, విక్రయించడంగానీ, అగ్రిమెంట్ చేసుకోవడం గానీ చేయకూడదని స్పష్టంగా పేర్కొన్నారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపైన ప్రాజెక్టు వ్యయంలో 10 శాతం పెనాల్టీ విధిస్తామని ఛైర్మన్ శివారెడ్డి హెచ్చరించారు. డాక్యుమెంటేషన్ అంతా రెరా వెబ్‌సైట్‌లో చేసుకోవచ్చన్నారు. నూతన రెరా కమిటీ ఏర్పాటై నాలుగు నెలలు అయిన సందర్భంగా కొనుగోలుదారుల ప్రయోజనాలే లక్ష్యంగా ఉమ్మడి 13 జిల్లాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ నెల 28, 29 తేదీల్లో కడపలో అవగాహన సదస్సు నిర్వహిస్తామన్నారు.

# ఏపీ ఎక్సైజ్ పాలసీలో కీలక మార్పులు వారికి పండగే

**అమరావతి, జనవరి 13:** ఏపీ ఎక్సైజ్ పాలసీల రాష్ట్ర ప్రభుత్వం పలు ముఖ్యమైన మార్పులు చేసింది. బార్ల వ్యాపారులకు ఊరటనిచ్చేలా బార్లపై విధించిన అదనపు రిటైల్ ఎక్సైజ్ ట్యాక్)ను పూర్తిగా రద్దు చేసింది. 2019 నవంబర్ నుంచి బార్లపై ఉన్న ప్రత్యేస తొలగిస్తూ నిర్ణయం తీసుకుంది సర్కార్. ఈ మేరకు మంగళవారం.. ఎక్సైజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేశ్ కుమార్ మీనా.. జీఓ ఎంఎస్ నంబర్ 24ను జారీ చేశారు.ప్రధాన మార్పులు ఇవే.ఇకపై రిటైల్ షాపులు, బార్ల మధ్య ఒకే మద్యానికి రెండు ధరలు ఉండవు. ధరల్లో సమానత్వం పునరుద్ధరణ. ఏపీఎస్‌బీసీఎల్) డిపోల నుంచి బార్లకు సరఫరా చేసే ఐఎంఎఫ్ఎల్, ఎఫ్ఎల్‌పై అదనపు పన్ను విధింపు ఉండకూడదని ఆదేశం.ఎక్సైజ్ చట్టాల ప్రకారం కొత్త నోటిఫికేషన్ జారీ.2025




బార్ లైసెన్స్ నిబంధనల్లో సవరణలు చేస్తూ నిర్ణయంఈ నిర్ణయం బార్ల వ్యాపారులకు పెద్ద ఊరటగా మారనుంది. ఇలాంటి మార్పులతో బార్ల వ్యాపారులకు గణనీయంగా ఖర్చులు తగ్గే అవకాశం ఉంది. డైరెక్టర్ ఆఫ్ ఎక్సైజ్, డిస్టిలరీస్ కమిషనర్, ఞూాదీజూ అధికారులు ఈ మార్పుల అమలుకు బాధ్యత వహించనున్నారు. ఈ ఉత్తర్వులు నేటి నుంచి(2026 జనవరి 13) నుంచి అమలులోకి వస్తాయి. గతంలో బార్లకు రిటైల్ షాపుల కంటే ఎక్కువ ధరకు మద్యం సరఫరా అవుతుండటం వల్ల వ్యాపారంలో ఇబ్బందులు ఎదురవుతున్న పరిస్థితి తలెత్తేది. ఇప్పుడు ధరల సమానత్వంతో బార్లకు బిగ్ రిలీఫ్ అనే చెప్పుకోవచ్చు.

# సంక్రాంతి వేళ మందుబాబులకు షాక్ మద్యం ధరలు భారీగా పెంపు



**అమరావతి, జనవరి 13:** సంక్రాంతి పండుగ వేళ ఏపీ ప్రభుత్వం షాకిచ్చింది. మద్యం ధరలను భారీగా పెంచేసింది. అన్ని రకాల మఅబశ్రీశ్రీద్యం బాటిళ్లపై రూ.10.. రిటైలర్ల మార్జిన్‌లో 1 శాతం పెంచింది. ఈ మేరకు సోమవారం నాడు ఉత్తర్వులు జారీ చేసింది.కాగా, ఈ పెంపు ఐఎంఎఫ్ఎల్, ఫారిన్ లిక్కర్‌కు వర్తిస్తుందని అధికారులు తెలిపారు. రూ.99 ధరలో లభించే కొన్ని బ్రాండ్లు, బీరు, వైన్, రెడీ టు డ్రింక్స్‌పై మాత్రం ధరల పెంపు వర్తించదని స్పష్టంచేశారు. అలాగే బార్లపై విధిస్తున్న రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్‌ను ఏపీ ప్రభుత్వం రద్దు చేసింది.

# ఏపీ మెడికల్ కౌన్సిల్ కీలక నిర్ణయం డాక్టర్లకూ వాట్సాప్ సేవలు

**అమరావతి, జనవరి 13:** ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ కీలక నిర్ణయం తీసుకుంది.రాష్ట్రవ్యాప్తంగా వైద్యులకు ఉపయోగకరంగా ఉండేలా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత సేవలను ప్రారంభించింది. వైద్యులు తమ రిజిస్ట్రేషన్లు, రెన్యువల్స్, ఇతర కౌన్సిల్ సేవల కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, కృత్రిమ మేధ ఆధారంగా పనిచేసే వాట్సాప్ సేవలను అందుబాటులోకి తెచ్చింది.సోమవారం సచివాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారికంగా ఈ సేవలను ప్రారంభించారు.డాక్టర్లు 9030999616 నంబర్‌కు మెసేజ్ చేయటం ద్వారా క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా ఈ సేవలను పొందవచ్చు. దీని ద్వారా 10 రకాల సేవలు అందుబాటులో ఉంచారు. నూతన రిజిస్ట్రేషన్లు, సర్టిఫికేట్ పునరుద్ధరణ, అవసరమైన పత్రాల వివరాలు, స్లాట్ బుకింగ్, క్రెడిట్ పాయింట్ల వంటి మొత్తం 10 రకాల సేవలు అందించనున్నారు. మరోవైపు కేవలం టెక్స్ట్ మెసేజ్‌లే కాకుండా, వైద్యులకు సులభంగా అర్థమయ్యేలా వివరణాత్మక వీడియోలు, ప్రశ్నలు, జవాబుల



ఫార్మాట్‌లో సమాచారాన్ని పొందుపరిచారు.ఈ సందర్భంగా మాట్లాడిన ఏపీ మెడికల్ కౌన్సిల్ ఛైర్మన్ శ్రీహరి రావు.. ప్రస్తుతం కౌన్సిల్‌లో సుమారు1.3 లక్షల మంది వైద్యులు నమోదై ఉన్నారని వెల్లడించారు. వీరికి సేవలను మరింత వేగవంతం చేసేందుకు ఈ ఏఐ ఆధారిత వాట్సాప్ సేవలు తెచ్చినట్లు వెల్లడించారు. అలాగే రెన్యువల్ ప్రక్రియను డీసెంట్రలైజ్ చేసి.. జిల్లా స్థాయి సెంటర్లలో అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. మాండేటరీ క్రెడిట్ పాయింట్లను కూడా తగ్గించామని వివరించారు. మరోవైపు ఈ ఏఐ చాట్‌బాట్ వల్ల వైద్యులకు సమయం ఆదా అవ్వడమే కాకుండా.. 24 గంటలూ నమ్మకమైన సమాచారం అందుబాటులో ఉంటుందని అధికారులు వెల్లడించారు.మరోవైపు ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ రాష్ట్రంలో వైద్యుల రిజిస్ట్రేషన్, వైద్య విద్య ప్రమాణాలను పర్యవేక్షించే సంస్థ, వైద్యులు సరైన ప్రమాణాలతో సేవలు అందించేలా చూస్తూ ఉంటుంది, ఆరోగ్య సంరక్షణను ప్రోత్సహిస్తుంది, అలాగే వైద్యులకు జిల్లా స్థాయిలో రిజిస్ట్రేషన్, రెన్యువల్ వంటి సేవలను అందిస్తుంది. ఏపీలో వైద్య సేవలు అందించే వైద్యులందరూ ఇక్కడ రిజిస్టర్ చేసుకోవాలి.జవీజు క్రెడిట్ పాయింట్లు, వాటికి సంబంధించిన నిబంధనలను అమలను ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ పర్యవేక్షిస్తూ ఉంటుంది. వైద్యులపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటుంది, అవసరమైతే వారి లైసెన్స్‌లను సస్పెండ్ చేస్తుంది.

TGTEL/25/A3750 ... నిజమే ...
నిజాయితీ
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక




# బ్రిక్స్ సారథిగా ప్రపంచ సంక్షేమమే మా లక్ష్యం



**న్యూఢిల్లీ, జనవరి 13:** ఈ ఏడాది బ్రిక్స్ కూటమి సారథిగా ప్రపంచ సంక్షేమానికి తొలి ప్రాధాన్యం ఇస్తామని భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ వెల్లడించారు. కూటమిలోని అన్ని దేశాలను కలుపుకొని ప్రపంచ సంక్షేమానికి ప్రభావవంతంగా కృషి చేస్తామన్నారు. 2026 సంవత్సరం నాటికి బ్రిక్స్ కూటమి ఏర్పాటై 20 ఏళ్లు గడిచాయని ఆయన పేర్కొన్నారు. ఈ వ్యవధిలో ప్రపంచ ప్రధాన మార్కెట్లు, వికసిత ఆర్థిక వ్యవస్థల మధ్య సహకార భావనను పెంపొందించే వేదికగా బ్రిక్స్ నిలిచిందన్నారు. మంగళవారం 'బ్రిక్స్ - 2026' లోగో, అధికారిక వెబ్‌సైట్లను జై శంకర్ ప్రారంభించారు. 'అందరికీ వికాసం' అనే లక్ష్యంతో ఈసారి బ్రిక్స్ సదస్సు జరుగుతుందన్నారు. గత రెండు దశాబ్దాల వ్యవధిలో బ్రిక్స్ కూటమి అజెండా, సభ్యత్వాలు గణనీయంగా పెరిగాయని ఆయన గుర్తు చేశారు. మారుతున్న అంతర్జాతీయ పరిస్థితులకు అనుగుణంగా స్పందిస్తూ, ప్రజా కేంద్రక వికాసంపై ఫోకస్ చేస్తూ ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. బ్రిక్స్ కూటమిలోని దేశాలు ఆచరణాత్మక సహకార భావనతో సంప్రదింపులు జరుపుతూ పురోగమిస్తున్నాయన్నారు.

# బంగ్లాదేశ్‌లో దారుణం పోలీస్ కస్టడీలో ప్రముఖ సింగర్ మృతి



**బంగ్లాదేశ్:** బంగ్లాదేశ్‌లో దారుణం చోటు చేసుకుంది. ప్రముఖ సింగర్, మ్యూజిక్ డైరెక్టర్ ప్రొలొయ్ చకి.. పోలీస్ కస్టడీలో అనుమానాస్పద స్థితిలో కన్నుమూశారు. పోలీసుల నిర్లక్ష్యం కారణంగానే ఆయన చనిపోయినట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా పార్టీకి చెందిన కీలక నేతల్లో ప్రొలొయ్ ఒకరు. హిందూ రాజకీయ నాయకుడిగా ఆయనకు మంచి పేరుంది. అవామీ లీగ్ పబ్నా జిల్లా యూనిట్‌కు కల్చరల్ ఎఫైర్స్ సెక్రటరీగా పని చేశారు. 2024లో చోటు చేసుకున్న బాంబు బ్లాస్ట్ కేసుతో సంబంధం ఉందని ఆరోపిస్తూ పోలీసులు ప్రొలొయ్‌ని అరెస్ట్ చేశారు. అప్పటి నుంచి ఆయన పోలీస్ కస్టడీలో ఉన్నారు.ప్రొలొయ్ కుటుంబ సభ్యులు చెబుతున్న దాని ప్రకారం.. హై బీపీ, డయాబెటిస్, గుండె జబ్బులతో బాధపడుతున్న ఆయన జైలుకు వెళ్లిన తర్వాత నరకం చూశారు. జైలు అధికారులు ప్రొలొయ్ ఆరోగ్యం గురించి పట్టించుకోలేదు. సరైన వైద్యం కూడా చేయించలేదు. దీంతో సమస్యలు తీవ్రమయ్యాయి. గురువారం ఆయన ఆరోగ్యం బాగా దెబ్బతింది. జైలు అధికారులు పబ్నా సదర్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. ప్రొలొయ్ ఆరోగ్య పరిస్థితి మెరుగుపడకపోవటంతో అక్కడి వైద్యులు శుక్రవారం రాత్రి రాజ్‌షాహీ మెడికల్ కాలేజీకి రెఫర్ చేశారు. రాజ్‌షాహీ మెడికల్ కాలేజీలో చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి 9 గంటల సమయంలో ప్రొలొయ్ చనిపోయారు.ప్రొలొయ్ మరణంపై ఆయన కొడుకు మీడియాతో మాట్లాడుతూ.. 'ఆగస్టు 4వ తేదీన చోటు చేసుకున్న హింసకు సంబంధించి మా నాన్నపై ఎలాంటి కేసు నమోదు కాలేదు. తర్వాత బాంబ్ బ్లాస్ట్ కేసుతో సంబంధం ఉందంటూ అరెస్ట్ చేసి తీసుకెళ్లిపోయారు. మా నాన్నకు చాలా కాలం నుంచి డయాబెటిస్, గుండె జబ్బు ఉంది. జైల్లో ఆయన ఆరోగ్య పరిస్థితి క్షీణించింది. ఆ విషయం గురించి పోలీసులు అధికారికంగా మాకు సమాచారం ఇవ్వలేదు. ఆస్పత్రికి తీసుకెళ్లిన తర్వాత వేరే వాళ్లు చెబితే మాకు తెలిసింది. వెంటనే అక్కడికి వెళ్లాము. అక్కడ కూడా ఆయనకు సరైన వైద్యం అందలేదు. దీంతో ప్రాణాలు కోల్పోయారు' అంటూ ఆవేదన వ్యక్తం చేశాడు.

# అమెరికాను ఎలా ఎదుర్కోవాలో మాకు తెలుసు ఇరాన్ అగ్రనేత వార్నింగ్



**అమెరికా:** ఆర్థిక సంక్షోభం, అంతర్గత తిరుగుబాటు సమస్యలతో సతమతమవుతున్న ఇరాన్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో పిడుగు వేశారు. ఇరాన్‌తో వాణిజ్యం చేసే దేశాలపై 25 శాతం సుంకాలను విధిస్తామని హెచ్చరించారు. ఆమెరికా జోక్యం, ట్రంప్ హెచ్చరికలపై ఇరాన్ సుప్రీం లీడర్ ఆయుతొల్లా ఖమేనీ తాజాగా స్పందించారు. ఆమెరికాకు వార్నింగ్ ఇస్తూ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ చేశారు 'శత్రువుల ముందు తలొగ్గేది లేదని గతంలో పలుసార్లు చాటి చెప్పాం. ఇప్పటికైనా అమెరికా మోసపూరిత చర్యలకు దూరంగా ఉండాలి. మా దేశానికి ద్రోహం చేస్తున్న కిరాయి మూకలపై ఆధారపడడం మానెయ్యాలి. ఇరాన్ చాలా బలమైన, శక్తివంతమైన దేశం. శత్రువు గురించి మాకు తెలుసు. వారిని ఎలా ఎదుర్కోవాలో మాకు తెలుసు. వారిని ఎదుర్కోవడానికి మేం ఎల్లప్పుడూ సిద్ధంగానే ఉంటాం' అని ఖమేనీ పోస్ట్ చేశారు.ప్రజలు చేస్తున్న నిరసనలు హింసాత్మకంగా మారడంతో ఇరాన్‌పై సైనిక చర్యను చేపట్టడం గురించి అమెరికా ఆలోచిస్తోంది . ఇరాన్‌పై వైమానిక దాడులు చేయడం ఒక ఆప్షన్‌గా ఉందని ట్రంప్ యంత్రాంగం ఇటీవల ప్రకటించింది. అలాగే ఇరాన్‌తో వాణిజ్యం చేసే దేశాలపై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్టు తాజాగా ట్రంప్ ప్రకటించారు. ఇరాన్‌తో వాణిజ్యం చేసే దేశాల్లో చైనా, తుర్కియే, యూఏఈ, భారత్ ముందు వరుసలో ఉన్నాయి.

# వివేకా హత్య కేసుపై సుప్రీం కోర్టులో మరోసారి వాయిదా

**న్యూఢిల్లీ, జనవరి 13:** మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించి సుప్రీం కోర్టులో విచారణ ఈనెల 20కి వాయిదా పడింది. ఈ కేసులో తదుపరి దర్యాప్తుపై సీబీఐ కోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ వివేకా కుమార్తె సునీతారెడ్డి సుప్రీంలో పిటిషన్ దాఖలు చేశారు. వివేకా హత్య కేసులో పరిమితంగా, పాక్షికంగా సీబీఐ దర్యాప్తునకు ట్రయల్ కోర్టు అనుమతించిన విషయం తెలిసిందే. దీంతో కోర్టు తీర్పును సవాలు చేస్తూ సునీతా రెడ్డి సుప్రీంను ఆశ్రయించారు.ట్రయల్ కోర్టు పాక్షికంగా మాత్రమే సీబీఐ దర్యాప్తునకు అనుమతి ఇవ్వడం, కేవలం ఇద్దరి పాత్రలపై మాత్రమే విచారణ జరపాలని ఆదేశించడం వంటి అంశాలను.. సునీత తన అప్లికేషన్‌లో వెల్లడించారు. గతంలో సుప్రీం కోర్టు ఇచ్చిన మార్గదర్శకాలకు అనుగుణంగా ట్రయల్



కోర్టు విచారణ జరపలేదని, తాము లేవనెత్తిన అంశాలకు విరుద్ధంగా పాక్షిక ఆదేశాలు ఇచ్చారని సునీత పిటిషన్‌లో పేర్కొన్నారు.గతంలో సీబీఐ విచారణ కొనసాగించే అంశంపై మూడు నెలల్లో తగిన నిర్ణయం తీసుకోవాలని ట్రయల్ కోర్టుకు.. సుప్రీం ధర్మాసనం ఆదేశించిన సంగతి తెలిసిందే. అయితే ఆ ఆదేశాలను పాటించకుండా ట్రయల్ కోర్టు పాక్షిక ఆదేశాలు ఇవ్వడం సరికాదని సునీత తరపు న్యాయవాది సుప్రీం దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో సునీత దాఖలు చేసిన అప్లికేషన్‌ను సుప్రీం కోర్టు విచారణ జరిపి, తదుపరి విచారణను వచ్చే మంగళవారానికి (జనవరి 20) వాయిదా వేసింది.

# ఆపరేషన్ సిందూర్ కొనసాగుతోంది త్రివిధ దళాల సమన్వయానికి ఇది నిదర్శనం

**పహల్గాం :** పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా చేపట్టిన ఆపరేషన్ సిందూర్ త్రివిధ దళాల సమన్వయానికి నిదర్శనమని ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది తెలిపారు. స్పష్టమైన రాజకీయ ఆదేశాలు, పూర్తి స్వేచ్ఛతోనే ఈ ఆపరేషన్ అమలు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. మంగళవారం దిల్లీలో జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్ ఇంకా కొనసాగుతూనే ఉందని స్పష్టం చేశారు.జాతీయ స్థాయిలో సహకార'ఆపరేషన్ సిందూర్ సమయంలో చర్యలు తీసుకోవడానికి లేదా ప్రతిస్పందించడానికి సాయుధ దళాలకు పూర్తి స్వేచ్ఛ ఉంది. భవిష్యత్‌లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు ఎదురైనా వాటిని సమర్థవంతంగా ప్రతిస్పందిస్తాయి. ఆపరేషన్ సిందూర్? కొనసాగుతోంది. ఈ ఆపరేషన్‌లో కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు , ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు, పౌర సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వాలు, అలాగే హోం మంత్రిత్వ శాఖ, రైల్వేలు తదితర శాఖలు కీలక పాత్ర పోషించాయి' అని ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది ప్రశంసించారు. వ్యూహాత్మక అంచనాల్లో మార్పుపహల్గాం ఉగ్రదాడి అనంతరం, అత్యున్నత స్థాయిలో తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలనే నిర్ణయం తీసుకున్నట్లు ఆర్మీ చీఫ్ తెలిపారు. మే 7న కేవలం 22 నిమిషాల్లో ప్రారంభమైన ఆపరేషన్, మే 10 వరకు 88 గంటల



పాటు సాగిందని వివరించారు. 'ఈ ఆపరేషన్ ద్వారా ఉగ్రవాద మౌలిక సదుపాయాలను ధ్వంసం చేయడం, లోతైన లక్ష్యాలపై దాడులు, శత్రు దేశాల అణు బెదిరింపుల ప్రచారాన్ని ఖండించడం వంటి కీలక విజయాలు సాధించాం. మొత్తం 9 లక్ష్యాల్లో ఏడింటిని భారత సైన్యం పూర్తిగా ధ్వంసం చేసింది. అనంతరం పాకిస్థాన్ నుంచి వచ్చిన చర్యలకు సమతుల్యమైన ప్రతిస్పందన ఇవ్వడంలో సైన్యం కీలక పాత్ర పోషించింది ' అని జనరల్ ద్వివేది తెలిపారు. 2025లో 31 మంది ఉగ్రవాదులను నిర్మూలించినట్లు ఉపేంద్ర ద్వివేది తెలిపారు. వారిలో 65శాతం మంది పాకిస్థాన్?కు చెందినవారని అన్నారు. వీరిలో పహల్గాం దాడికి పాల్పడిన ముగ్గురు నిందితులు ఆపరేషన్ మహాదేవ్?లో చంపేసినట్లు చెప్పారు.ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న సాయుధ ఘర్షణల్లో గణనీయమైన పెరుగుదల కనిపించిందని ద్వివేది పేర్కొన్నారు. సిద్ధంగా ఉన్న దేశాలే విజయం సాధిస్తాయి అనే వాస్తవాన్ని ఈ పరిస్థితులు గుర్తు చేస్తున్నాయని అన్నారు. భద్రతా సవాళ్లను ఎదుర్కోవడంలో భారత్ సైనిక సంసిద్ధతను ఆపరేషన్ సిందూర్ ద్వారా ప్రపంచానికి చాటిందని పేర్కొన్నారు. అలాగే ఈశాన్య సరిహద్దులో పరిస్థితులు స్థిరంగానే ఉన్నాయని తెలిపారు. అయితే అప్రమత్తంగా ఉండటం కీలకమని అన్నారు. చైనా సరిహద్దులోని భారత మోహరింపులు బలంగా ఉన్నాయని చెప్పారు. అలాగే జమ్మూకశ్మీర్‌లో పరిస్థితులు సున్నితంగా ఉన్నా, ప్రస్తుతం అవి నియంత్రణలోనే ఉన్నాయన్నారు. ఇక 'జాయింట్‌నెస్, ఆత్మనిర్భరత, ఇన్నోవేషన్ల ఆధారంగా చేపట్టిన సంస్కరణ వల్ల 2025లో భారత్ సైన్యం గణనీయమైన పురోగతి సాధించిందని తెలిపారు.

# జననాయగన్ సినిమాను అడ్డుకోవడం అంటే తమిళ సంస్కృతిపై దాడి చేసినట్టే: రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ, జనవరి 13:** తమిళ అగ్రనటుడు, టీవీకే అధినేత విజయ్ చివరి సినిమాగా తెరకెక్కిన 'జననాయగన్ విడుదల ఆగిపోవడంపై కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ స్పందించారు. 'జననాయగన్ సినిమాకు సెన్సార్ సర్టిఫికెట్ ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంటోం దన్నారు. ఈ మేరకు విజయ్ సినిమాకు ఆయన మద్దతు ప్రకటించారు. 'జననాయగన్‌ను అడ్డుకోవడం అంటే తమిళ సంస్కృతి మీదే దాడి చేయడమే అని స్పష్టం చేశారు. మంగళవారం విషయంపై కేంద్ర ప్రభుత్వంపై, ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై ఎక్స్ వేదికగా విమర్శలు గుప్పించారు. తమిళుల గొంతును ఎవరూ నొక్కలేరని హెచ్చరించారు."కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ తీరు సరిగా లేదు. 'జననాయగన్ సినిమాను అడ్డుకోవ డానికి వారు ప్రయత్నిస్తున్నారు. ఇది కచ్చితంగా తమిళ సంస్కృతి పై దాడి. మిస్టర్ మోదీ, మీరు తమిళ ప్రజల గొంతును అణచివే యలేరు. మీ ప్రయత్నాలు ఎప్పటికీ ఫలించవు"- రాహుల్ గాంధీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేతఅసలు వివాదం ఏంటివిజయ్ హీరోగా నటించిన 'జననాయగన్ చిత్రం విడుదలకు సిద్ధమైంది. అయితే



సెన్సార్ బోర్డు దగ్గర దీనికి బ్రేకులు పడ్డాయి. ఈ సినిమాలో కొన్ని దృశ్యాలు మతపరమైన మనోభావాలను దెబ్బతీ సేలా ఉన్నాయని సీబీఎఫ్‌సీ అభ్యంతరం వ్యక్తం చేసింది. దీంతో సినిమాకు సర్టిఫికెట్ జారీ ప్రక్రియను నిలిపివేసింది. ఇది విజయ్ అభిమానుల్లో, చిత్ర యూనిట్‌లో ఆందోళన రేకెత్తించింది.కోర్టుల చుట్టూ సినిమా రీల్‌సెన్సార్ బోర్డు నిర్ణయాన్ని సవాల్ చేస్తూ చిత్ర నిర్మాతలు న్యాయపోరాటానికి దిగారు. ఈ వ్యవహారం మలుపుల మీద మలుపులు తిరుగుతోంది. మొదట నిర్మాతలు మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు. అక్కడ సింగిల్ జడ్జి బెంచ్ విచారణ జరిపింది. సినిమాకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. వెంటనే 'యూ/ఏ 16o' సర్టిఫికెట్ జారీ చేయాలని సెన్సార్ బోర్డును ఆదేశించింది. అయితే, ఈ తీర్పుపై మద్రాస్ హైకోర్టు డివిజన్ బెంచ్ (ద్విసభ్య ధర్మాసనం) స్టే విధించింది. జనవరి 9, 2026న వెలువడిన ఈ ఉత్తర్వులతో సినిమా సర్టిఫికెట్ ప్రక్రియ మళ్లీ ఆగిపోయింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన ఆదేశాలను పక్కనపెట్టింది.సుప్రీం మెట్లెక్కిన నిర్మాతలుహైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పుతో షాక్ తిన్న 'జననాయగన్ నిర్మాతలు ఇప్పుడు దేశ అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. వారు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. మద్రాస్ హైకోర్టు డివిజన్ బెంచ్ జనవరి 9న ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులపై స్టే విధించాలని కోరారు. అవతలి పక్షం వాదనలు వినకుండానే తక్షణమే స్టే ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. హైకోర్టు సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును అమలు చేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. "మా సినిమా విడుదలకు అడ్డంకులు తొలగించండి. హైకోర్టు ఉత్తర్వుల

# అమెరికాలో గ్రీన్‌లాండ్ విలీనం ప్లాన్

**అమెరికా:** అమెరికాలో గ్రీన్‌లాండ్‌ను తమ దేశంలో భాగం చేసుకోవడానికి కొత్త బిల్లు ప్రవేశపెట్టారు. రిపబ్లికన్ కాంగ్రెస్ సభ్యుడు రాండీ ఫైన్ హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్ లో "గ్రీన్‌లాండ్ అక్విజిషన్ అండ్ స్టేట్‌హుడ్ యాక్ట్" పేరుతో ఈ బిల్లును పెట్టారు. ఇది అమలులోకి వస్తే గ్రీన్‌లాండ్‌ను భవిష్యత్తులో అమెరికా రాష్ట్రంగా మార్చే అవకాశముంది.ఈ బిల్లు లక్ష్యం ఏమిటంటే, యు.ఎస్. అధ్యక్షుడికి గ్రీన్‌లాండ్‌ను అమెరికాలో విలీనం చేసేందుకు కావాల్సిన చర్చలు, ఒప్పందాలు, చర్యలు తీసుకునే అధికారాన్ని ఇవ్వడం. విలీనం జరిగితే, గ్రీన్‌లాండ్ కూడా అమెరికాలోని అలాస్కా లేదా హవాయి లాగా అధికారిక ప్రాంతం అవుతుంది, తర్వాత రాష్ట్ర హోదాకు అర్హత పొందే దిశగా పనిచేయవచ్చు.అమెరికా దీన్ని ఎందుకు ప్రయత్నిస్తోంది అంటే, ఆర్కిటిక్ ప్రాంతంలో చైనా, రష్యా ప్రభావం పెరుగుతున్న నేపథ్యంలో, సైనికంగా మరియు వ్యూహాత్మకంగా గ్రీన్‌లాండ్ ఎంతో కీలకం. అక్కడి భౌగోళిక స్థానం ఉత్తర అట్లాంటిక్




భద్రతకు, భవిష్యత్ వనరుల కోసం, సైనిక ఆధిపత్యానికి చాలా ముఖ్యం అని అమెరికా నాయకులు చెబుతున్నారు.అయితే గ్రీన్‌లాండ్ మరియు డెన్మార్క్ ఈ ప్రతిపాదనను స్పష్టంగా తిరస్కరించాయి. తమ భూభాగం అమ్మకం లేదా బదలాయింపు అసలు సాధ్యం కాదని, అమెరికా చర్చలు చేయడానికే అవకాశం లేదని డెన్మార్క్ అధికారికంగా ప్రకటించింది. గ్రీన్‌లాండ్ స్వయంప్రభుత్వ ప్రభుత్వం కూడా ప్రజాస్వామ్యంగా తాము ఎలాంటి విలీనం ఆలోచనకు మద్దతు ఇవ్వబోమని చెప్పింది.యూరప్ దేశాలూ అమెకా అడుగు పై తీవ్ర విమర్శలు చేశాయి. గ్రీన్‌లాండ్‌ను అమెరికా బలవంతంగా స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేస్తే అది నాటో అనుబంధంపై ప్రభావం పడుతుందని యూరోపియన్ నేతలు హెచ్చరిస్తున్నారు. భూభాగం ఒప్పందాలు సైనిక ఒత్తిడితో కాదు, పరస్పర అంగీకారంతోనే జరగాలనేది వారి అభిప్రాయం.ప్రస్తుతం ఈ బిల్లు కేవలం ప్రతిపాదన దశలోనే ఉంది. హౌస్ కమిటీలు పరిశీలించిన తర్వాత రిపబ్లిక్ మరియు డెమోక్రట్స్ మద్దతు దొరికితేనే ముందుకు వెళ్లగలదు. వాస్తవానికి ఇది అమలుకు చాలా దూరంలో ఉంది. గ్రీన్‌లాండ్ ప్రజలు, యూరప్ ప్రభుత్వాలు వ్యతిరేకంగా ఉన్న నేపథ్యంలో, ఈ ప్రయత్నం విజయవంతం అవుతుందో లేదో కాలమే నిర్ణయిస్తుంది.

# అరుణాచల్‌లో చైనా గ్రామాలను ఆక్రమిస్తుంటే ఇక్కడ ఆలింగనం చేసుకుంటున్నారు

**'అరుణాచల్ :** చైనా కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధి బృందంతో సమావేశమైన బీజేపీ నాయకులపై తీవ్ర స్థాయిలో విరుచుకపడ్డారు కాంగ్రెస్ నేత సుప్రియా శ్రీనాతే. అక్కడ అరుణాచల్ ప్రదేశ్?లో చైనా గ్రామాలను ఆక్రమిస్తుంటే, ఇక్కడ నేతలు ఆలింగనం చేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. దిల్లీలోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో చైనా కమ్యూనిస్టు నేతలతో సమావేశమైన ఫొటోను ఎక్స్?లో పోస్ట్ చేశారు. వారితో సమావేశమైనా బీజేపీని ప్రశ్నించడంలో మీడియా విఫలమైందని దుయ్యబట్టారు.ఆపరేషన్ సిందూర్ సమయంలో చైనా మన దాయాది పాకిస్థాన్?కు మద్దతు ఇచ్చింది. గల్వాన్? లోయలో మన సైనికులు అమరులయ్యారు. లద్దాఖ్?లో అనేక ప్రాంతాలను చైనా ఆక్రమిస్తోంది. అరుణాచల్ ప్రదేశ్?లోని



గ్రామాలను చైనా స్వాధీనం చేసుకుంటుంది. కానీ ఇక్కడ నేతల ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటున్నారు. వీరిద్దరి మధ్య ఉన్న సంబంధం ఏంటి? దేశానికి వ్యతిరేకంగా బీజేపీ ఎందుకు ప్రవర్తిస్తోంది. బీజేపీ- చైనా మధ్య అసలు ఏం రహస్య ఒప్పందం జరిగింది?బీజేపీ కేంద్ర కార్యాలయంలో సమావేశంఅంతక ుముందు దిల్లీలోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో హె సున్ హైయాన్? నేతృత్వంలోని చైనా కమ్యూనిస్ట్ పార్టీ బృందంతో ఆ పార్టీ నేతలు భేటీ అయ్యారు. బీజేపీ తరఫున ప్రధాన కార్యదర్శి అరుణ్? సింగ్? హాజరయ్యారు. ఇరు దేశాల నేతలు పలు అంశాలపై చర్చించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను బీజేపీ విదేశాంగ వ్యవహారాల ఇంఛార్జ్? విజయ్? చౌతావాలే సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో తీవ్ర దుమారం రేగింది.

# అండర్-19 వరల్డ్ కప్ 2026 షెడ్యూల్ వచ్చేసింది




క్రికెట్ లవర్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఐసీసీ మెన్స్ అండర్-19 క్రికెట్ ప్రపంచకప్ 2026 సమరం మరికొన్ని రోజుల్లో ప్రారంభం కానుంది. ఈసారి ఈ మెగా టోర్నీకి జింబాబ్వే, నమీబియా దేశాలు సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్నాయి. జనవరి 15న ప్రారంభం కానున్న ఈ టోర్నమెంట్ ఫిబ్రవరి 6 వరకు సాగనుంది. మొత్తం 16 జట్లు నాలుగు గ్రూపులుగా విడిపోయి టైటిల్ కోసం తలపడనున్నాయి. యువ క్రికెటర్ల ప్రతిభను ప్రపంచానికి చాటే ఈ వేదికపై భారత్ తన ఆధిపత్యాన్ని నిరూపించుకోవడానికి సిద్ధంగా ఉంది. ఈ టోర్నీలో పాల్గొనే 16 జట్లను ఐసీసీ నాలుగు గ్రూపులుగా విభజించింది. గ్రూప్-ఎ లో ఆస్ట్రేలియా, ఐర్లాండ్, జపాన్, శ్రీలంక ఉండగా.. గ్రూప్-బీ లో డిఫెండింగ్ ఛాంపియన్ ఇండియా, బంగ్లాదేశ్, న్యూజిలాండ్, అమెరికా ఉన్నాయి. గ్రూప్-జ లో ఇంగ్లాండ్, పాకిస్థాన్, స్కాట్లాండ్, ఆతిథ్య జింబా బ్వే పోటీపడుతున్నాయి. గ్రూప్-ఐ లో ఆఫ్ఘనిస్థాన్, సౌతాఫ్రికా, టాంజా నియా, వెస్టిండీస్ జట్లు తలపడనున్నాయి. ప్రతి గ్రూప్ నుంచి మొదటి మూడు స్థానాల్లో నిలిచిన జట్లు సూపర్ సిక్స్ దశకు చేరుకుంటాయి. ఈ టోర్నీలో భారత జట్టు తన ప్రయాణాన్ని జనవరి 15న అమెరికాతో జరిగే మ్యాచ్‌తో ప్రారంభించనుంది. ఈ మ్యాచ్ బులవాయోలోని క్వీన్స్ స్పోర్ట్స్ క్లబ్ వేదికగా జరగనుంది. ఆ తర్వాత జనవరి 17న బంగ్లాదేశ్‌తో, జనవరి 24న న్యూజిలాండ్‌తో టీమిండియా తలపడనుంది. గ్రూప్ దశలో భారత్ ఆడే మ్యాచులన్నీ బులవాయోలోనే నిర్వహించనున్నారు. అత్యంత విజయవంతమైన జట్టుగా పేరున్న భారత్, ఈసారి కూడా ఫేవరెట్‌గా బరిలోకి దిగుతోంది. ఈ ప్రపంచకప్ కోసం మొత్తం ఐదు స్టేడియాలను ఎంపిక చేశారు. జింబాబ్వేలోని హరారే స్పోర్ట్స్ క్లబ్, తకాషింగా స్పోర్ట్స్ క్లబ్, బులవాయోలోని క్వీన్స్ స్పోర్ట్స్ క్లబ్‌లో మ్యాచులు జరుగుతాయి. నమీబియాలోని విన్డోఅబ్ శ్రీశ్రీక్‌లో ఉన్న నమీబియా క్రికెట్ గ్రౌండ్, హెచ్‌పీ ఓవల్‌లో మరికొన్ని మ్యాచులు నిర్వహిస్తారు. సూపర్ సిక్స్ దశ ముగిసిన తర్వాత టాప్-2 జట్లు సెమీ ఫైనల్స్‌కు చేరుకుంటాయి. మొదటి సెమీ ఫైనల్ ఫిబ్రవరి 3న, రెండో సెమీ ఫైనల్ ఫిబ్రవరి 4న జరగనుండగా.. గ్రాండ్ ఫినాలే ఫిబ్రవరి 6న హరారేలో జరగనుంది. గ్రూప్ దశ ముగిసిన వెంటనే జనవరి 25 నుంచి సూపర్ సిక్స్ మ్యాచులు ప్రారంభమవుతాయి. ఈ దశలో జట్లు తమ సత్తా చాటి సెమీస్ బెర్త్ దక్కించుకోవడానికి తీవ్రంగా శ్రమిస్తాయి. యువ ఆటగాళ్లు తమ కెరీర్‌ను మలుపు తిప్పుకునే గొప్ప అవకాశం కావడంతో ప్రతి మ్యాచ్ హోరాహోరీగా సాగే అవకాశం ఉంది. ముఖ్యంగా భారత్, పాకిస్థాన్, ఆస్ట్రేలియా వంటి జట్లు టైటిల్ రేసులో ముందు వరుసలో ఉన్నాయి. క్రికెట్ అభిమానులకు వచ్చే మూడు వారాల పాటు అసలైన వినోదం లభించనుంది.

## మరో 299 పరుగుల దూరంలో వైభవ్ సూర్యవంశీ



బీహార్‌కు చెందిన ఈ 14 ఏళ్ల కుర్రాడు తన బ్యాటింగ్ విధ్వంసంతో ప్రపంచ క్రికెట్ దిగ్గజాలను సైతం ఆశ్చర్యపరుస్తున్నాడు. ఐపీఎల్ 2025లో రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడి, అతి పిన్న వయసులో సెంచరీ చేసిన ఆటగాడిగా ఇప్పటికే చరిత్ర సృష్టించిన వైభవ్, ఇప్పుడు మరో భారీ ప్రపంచ రికార్డుపై కన్నేశాడు. టీ20 క్రికెట్ చరిత్రలోనే అత్యంత వేగంగా 1000 పరుగుల మైలురాయిని చేరుకోవడానికి అతను కేవలం 299 పరుగుల దూరంలో ఉన్నాడు. ప్రస్తుతం వైభవ్ సూర్యవంశీ తన టీ20 కెరీర్‌లో 18 ఇన్నింగ్స్‌లలో 701 పరుగులు చేశాడు. అతని స్ట్రైక్ రేట్ చూస్తే ఎవరైనా ముక్కున వేలేసుకోవాల్సిందే.. ఏకంగా 204.37 స్ట్రైక్ రేట్‌తో అతను బ్యాటింగ్ చేస్తున్నాడు. ఇప్పటివరకు ఆడిన మ్యాచుల్లో 62 సిక్సర్లు, 53 ఫోర్లు బాదాడు. ఇప్పుడు అతను తన తదుపరి 5 ఇన్నింగ్స్‌లలో 299 పరుగులు సాధిస్తే, ప్రపంచంలోనే అత్యంత వేగంగా 1000 టీ20 పరుగులు పూర్తి చేసిన బ్యాటర్‌గా షాన్ మార్ష్, బ్రాడ్ హాడ్జ్ లతో కలిసి అగ్రస్థానంలో నిలుస్తాడు. ఒకవేళ కేవలం 4 ఇన్నింగ్స్‌లలోనే ఈ పరుగులు చేస్తే, అతను ఈ రికార్డుకు ఏకైక యజమాని అవుతాడు. ప్రస్తుతం టీ20ల్లో అత్యంత వేగంగా 1000 పరుగులు చేసిన రికార్డు ఆస్ట్రేలియా ఆటగాళ్లు షాన్ మార్ష్, బ్రాడ్ హాడ్జ్ (చెరో 23 ఇన్నింగ్స్‌లు) పేరిట ఉంది. వారి తర్వాత మాథ్యూ హేడెన్ (24 ఇన్నింగ్స్‌లు) ఉన్నాడు. భారతీయుల విషయానికి వస్తే, దేవదత్ పడిక్కల్ 25 ఇన్నింగ్స్‌లలో ఈ ఘనత సాధించి టాప్‌లో ఉన్నాడు. ఇప్పుడు వైభవ్ గనుక తన ఫామ్‌ను కొనసాగిస్తే వీరందరి రికార్డులు కనుమరుగవ్వడం ఖాయం. ముఖ్యంగా ఐపీఎల్ 2026 సీజన్ వైభవ్ కెరీర్‌కు అత్యంత కీలకం కానుంది. కేవలం ఐపీఎల్ లేదా దేశీయ క్రికెట్ మాత్రమే కాదు, త్వరలో జరగనున్న ఐసీసీ అండర్-19 ప్రపంచకప్‌లో కూడా వైభవ్ సూర్యవంశీ భారత జట్టులో కీలక ఆటగాడిగా ఉన్నాడు. ఆయుష్ మాత్రే సారథ్యంలో టీమిండియా బరిలోకి దిగుతుండగా, వైభవ్ తన మెరుపు ఇన్నింగ్స్‌లతో భారత్‌కు ఆరోసారి ప్రపంచకప్ అందిస్తాడని అభిమానులు ఆశిస్తున్నారు. ఇటీవల ఆసియా కప్‌లో కేవలం 32 బంతుల్లోనే సెంచరీ బాదిన వైభవ్, అదే ఊపును కొనసాగిస్తే 1000 పరుగుల ప్రపంచ రికార్డు సాధించడం అతనికి పెద్ద కష్టమేమీ కాదు.

# విరాట్ కోహ్లీ ఆ 'భయం' వదిలేశాడు అందుకే కింగ్ ఇప్పుడు మరింత డేంజరస్!



క్రికెట్ ప్రపంచంలో విరాట్ కోహ్లీ ఒక రన్ మెషీన్. గత దశాబ్ద కాలంగా అతను క్రీజులో ఉన్నాడంటే స్కోరు బోర్డు పరుగులెడుతుందని ఫ్యాన్స్?కు నమ్మకం. అయితే నిన్నటి వరకు మనం చూసిన కోహ్లీ వేరు, ఇప్పుడు చూస్తున్న కోహ్లీ వేరు. సాధారణంగా విరాట్ క్రీజులోకి రాగానే కొంచెం సమయం తీసుకుని, సెటిల్ అయ్యాక గేర్ మారుస్తుంటాడు. కానీ ఇప్పుడు సీన్ రివర్స్ అయ్యింది. న్యూజిలాండ్?తో జరిగిన మ్యాచ్?లో అతను ఆడిన తీరు చూస్తే, కోహ్లీ తన బ్యాటింగ్ ఫిలాసఫీని పూర్తిగా మార్చేసుకున్నాడని అర్థమవుతోంది. అసలు కింగ్ కోహ్లీలో కనిపిస్తున్న ఈ సడన్ చేంజ్ ఏంటి? తను ఎందుకు ఇంత అగ్రెసివ్?గా ఆడుతున్నాడు అనే వివరాలను గమనిద్దాం. ఎదురుదాడితోనే సమాధానంవడోదరలో జరిగిన మ్యాచ్?లో కోహ్లీ ఫస్ట్ మూడు బంతుల్లోనే బౌండరీ బాదేశాడు. రాయ్‌పుర్, రాంచీ మ్యాచ్‌ల్లో కూడా ఇదే ట్రెండ్ కనిపిస్తోంది. బౌలర్ ఎవరైనా సరే, క్రీజులోకి రాగానే తన ఆధిపత్యాన్ని చాటుకోవాలని కోహ్లీ ప్రయత్నిస్తున్నాడు. గతంలో ఇన్నింగ్స్?ను హోల్డ్ చేసే యాంకర్ రోల్ పోషించిన విరాట్ ఇప్పుడు మాత్రం ఎదురుదాడితో బౌలర్లను ఒత్తిడిలోకి నెట్టడమే లక్ష్యంగా పెట్టుకున్నాడు. అనవసరంగా వెయిట్ చేయకుండా మన స్ట్రెంగ్త్ మీద నమ్మకంతో కౌంటర్ ఎటాక్ చేయాలి అని కోహ్లీ స్వయంగా తన కొత్త ఫార్ములాను బయటపెట్టాడు. రికార్డుల భారం వదిలేసి1విరాట్ కోహ్లీ ఇప్పుడు ఏ రికార్డు కోసమో లేక తనని తాను నిరూపించుకోవడానికో ఆడటం లేదు. అన్నీ సాధించాక వచ్చే ఒక రకమైన స్వేచ్ఛ అతని బ్యాటింగ్ లో కనిపిస్తోంది. టెస్ట్, టీ20 రిటైర్మెంట్ తర్వాత వన్డేలలో మళ్ళీ స్ట్రాంగ్ రీఎంట్రీ ఇచ్చిన కోహ్లీ, తనలోని పాత ప్యాషన్?ను వెతుక్కుంటున్నట్లు కనిపిస్తోంది. గణాంకాలు చూస్తే ఈ విషయం స్పష్టమవుతుంది. అక్టోబర్ నుంచి ఆడిన ఏడు మ్యాచుల్లో విరాట్ 106 స్ట్రైక్ రేట్?తో 469 పరుగులు చేశాడు. ఇది అతని కెరీర్ యావరేజ్ స్ట్రైక్ రేట్ (93.7) కంటే చాలా ఎక్కువ. రికార్డుల భారం దింపేసి ఆడుతుండటం వల్లే ఈ అద్భుతమైన ఫామ్ సాధ్యమవుతోంది. రోహిత్ శర్మ చూపిన బాటలో!కోహ్లీ ప్రస్తుత బ్యాటింగ్ స్టైల్ చూస్తుంటే కెప్టెన్ రోహిత్ శర్మ పద్ధతి గుర్తొస్తుంది. 2023 వన్డే వరల్డ్ కప్, 2024 టీ20 వరల్డ్ కప్?లలో రోహిత్ కూడా ఇదే తరహా అగ్రెసివ్ మైండ్ సెట్?తో ఆడి సక్సెస్ అయ్యాడు. వ్యక్తిగత రికార్డుల కంటే టీమ్?కి మంచి ఆరంభం ఇవ్వడమే లక్ష్యంగా రోహిత్ బ్యాట్ ఝులిపించాడు. ఇప్పుడు విరాట్ కూడా అదే బాటలో నడుస్తున్నాడు. నెంబర్ 3 లో బ్యాటింగ్?కి వచ్చే కోహ్లీ, బౌలర్లు సెటిల్ అవ్వకముందే వారి లయను దెబ్బతీస్తూ టీమ్ ఇండియాను సేఫ్ జోన్?లో కూర్చోబెడుతున్నాడు.

# డీమార్ట్ బిల్లుపై స్టాంప్ వేయడం వెనుక ఇంత పెద్ద కథ ఉందా




మనలో ప్రతీఒక్కరూ ఒక్కసారైనా డిమార్ట్‌కు వెళ్లి ఉంటారు. కుటుంబసభ్యులు లేదా స్నేహితులతో డీమార్ట్‌ను సందర్శించి ఉంటారు. ఇంట్లోకి అవసరమయ్యే అన్నీ సరుకులు, వస్తువులతో పాటు బట్టలు, ఎలక్ట్రానిక్ వస్తువులు.. ఇలా ప్రతీది డీమార్ట్‌లో లభిస్తాయి. అన్నీ వస్తువులు ఒకేచోట దొరుకుతుండటంతో వేరే వేరే షాపులు తిరగాల్సిన అవసరం ఉండదు. దీని వల్ల సమయం కూడా ఆదాయం అవుతుంది. ఈ కారణంతో డీమార్ట్‌కు ఎక్కువమంది వెళుతూ ఉంటారు. అంతేకాకుండా డీమార్ట్‌లో హోల్ సేల్ ధరలకే అన్నీ వస్తువులు లభించడంతో పాటు అనేక డిస్కౌంట్లు, ఆఫర్లు అందుబాటులో ఉంటాయి. దీంతో డీమార్ట్‌ను ఇష్టపడనివారంటూ ఎవరూ ఉండరు. ఇంట్లోకి ఏదైనా అవసరమైతే వెంటనే డీమార్ట్‌నే టక్కున అందరికీ గుర్తొస్తూ ఉంటుంది. బిల్లుపై స్టాంప్ ఎందుకంటే..?అయితే డీమార్ట్‌లో అనేక విషయాలు మనల్ని ఆకట్టుకుంటూ ఉంటాయి. భారీ డిస్కౌంట్ ఆఫర్లు, ఒకటి కొంటే ఒకటి ఉచితం లాంటి ఆఫర్లనే కాకుడా అక్కడ జరిగే కొన్ని సంఘటనలు ఇంట్రెస్టింగ్‌గా అనిపిస్తాయి. డీమార్ట్‌కు వెళ్లి మనం కొనుగోలు చేసిన వస్తువులకు బిల్లు పే చేసిన తర్వాత బయటకు వచ్చే సమయంలో ఎగ్జిట్ డోర్ వద్ద సెక్యూరిటీ గార్డ్ బిల్లుపై స్టాంప్ వేయడం మనం చూస్తూ ఉంటాం. ఇలా ఎందుకు వేస్తారనే అనుమానం చాలామందికి ఉంటుంది. ఇలా బిల్లుపై స్టాంప్ వేయడానికి రీజన్ ఏంటనేది చాలామందికి తెలియదు. కానీ దీని వెనుక ఓ పెద్ద కారణమే ఉంది. భద్రత దృష్ట్యా అలా బిల్లుపై స్టాంప్ వేసే రూల్ ప్రవేశపెట్టారు. డీమార్ట్‌లోని వస్తువులు చోరీకి గురి కాకుండా ఈ నిర్ణయం తీసుకున్నారు. బ్యాగులను ఎందుకు చెక్ చేస్తారంటే..?బిల్లుపై స్టాంప్ వేయడానికంటే ముందు మీ బ్యాగుల్లోని వస్తువులను సెక్యూరిటీ గార్డ్ చెక్ చేస్తాడు. బ్యాగులోని వస్తువులు బిల్లుతో సరిపోయాయా..? లేదా? అనేది తనిఖీ చేస్తాడు. డీమార్ట్‌లో క్యారీ బ్యాగ్ కోసం అదనంగా రుసుం వసూలు చేస్తారు. మీరు ఎన్ని క్యారీ బ్యాగ్‌లు తీసుకుంటే అన్ని బ్యాగుల సంఖ్యను బిల్లులో ఎంట్రీ చేస్తారు. మీరు డిమార్ట్ బిల్లును పరిశీలిస్తే సీ1, సీ2, సీ3 లాంటివి ఉంటాయి. సీ అంటే క్యారీ బాగ్ అని అర్థం. మీరు ఎన్ని బ్యాగులు తీసుకుంటే ఆ సంఖ్య పక్కన రాసి ఉంటుంది. సెక్యూరిటీ గార్డ్ ముందుగా మీ బిల్లు తీసుకుని అందులో క్యారీ బ్యాగుల సంఖ్య చూస్తాడు. ఆ తర్వాత మీ ట్రాలీలో ఎన్ని బ్యాగ్‌లు ఉన్నాయో చెక్ చేశాడు. బిల్లుపై సంఖ్యకు సమానంగా మీ దగ్గర బ్యాగ్‌లు ఉన్నాయా..? లేదా అద నంగా అనేది తనిఖీ చేస్తాడు. ఆ తర్వాత బిల్లుపై స్టాంప్ వేసి పంపిస్తారు.

# ఐటీ బోణి బెదుర్స్ మూడో త్రైమాసికంలో నిరాశపరిచిన టీసీఎస్



14 శాతం తగ్గిన నికర లాభంరూ.57 డివిడెండ్ ప్రకటించిన సంస్థఆరంభం బెదిరింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికాన్ని దేశీయ కార్పొరేట్లు నిరుత్సాహక ఆర్థిక ఫలితాలతో ప్రారంభించాయి. దేశీయ ఐటీ దిగ్గజం టీసీఎస్(టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్) నిరాశపరిచింది. అక్టోబర్-డిసెంబర్ మధ్యకాలానికిగాను సంస్థ రూ.10,657 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.12,380 కోట్ల లాభంతో పోలిస్తే 13.91 శాతం పతనం చెందింది. నూతన లేబర్ కోడ్ అమల్లోకి తీసుకురావడం వల్ల సంస్థపై రూ.2,128 కోట్ల పడిన భారం వల్లనే లాభాల్లో గండిపడిందని పేర్కొంది. క్రితం ఏడాది రూ.63,973 కోట్లుగా ఉన్న కంపెనీ ఆదాయం గత త్రైమాసికానికిగాను రూ.67,087 కోట్లకు ఎగబాకిందిగత నెల చివరినాటికి కంపెనీలో ఉద్యోగుల సంఖ్య 11,151 తగ్గి 5,82,163కి పరిమితమయ్యారు. పునర్వ్యవస్థీకరణలో భాగంగా 12 వేల మంది సిబ్బందిని తొలగించనున్నట్లు గతేడాది ప్రారంభంలో సంస్థ ప్రకటించిన విషయం తెలిసిందే. ఆర్థిక ఫలితాల విడుదల సందర్భంగా కంపెనీ సీఈవో, ఎండీ కే కృతివాసన్ మాట్లాడుతూ. .రాబోయే రోజుల్లో వృద్ధి కొనసాగుతుందని చెప్పారు. కృత్రిమ మేధస్సు నుంచి వచ్చే ఆదాయం 17 శాతం ఎగబాకి 1.8 బిలియన్ డాలర్లకు చేరుకున్నదని చెప్పారు. సమీక్షకాలంలో 9.3 బిలియన్ డాలర్ల విలువైన ఆర్డర్లను చేజిక్కించుకున్నట్టు తెలిపారు. మరోవైపు, ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికిగాను రూ.11 మధ్యంతర డివిడెండ్‌ను బోర్డు ప్రకటించింది. దీంతోపాటు ప్రత్యేక డివిడెండ్ రూ.46 కలుపుకొని మొత్తంగా రూ.57ని వాటాదారులకు చెల్లించడానికి బోర్డు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిందిహెచ్‌సీఎల్ ప్రాఫిట్ డౌన్ ఐటీ సేవల సంస్థ హెచ్‌సీఎల్ టెక్నాలజీ నిరాశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికానికిగాను కంపెనీ కన్సాలిడేటెడ్ నికర లాభం రూ.4,076 కోట్లుగా నమోదైంది. అంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.4,591 కోట్లతో పోలిస్తే 11.2 శాతం తగ్గింది. కానీ, ఇదే సమయంలో సంస్థ ఆదాయం ఏడాది ప్రాతిపదికన 13.3 శాతం ఎగబాకి రూ.33,872 కోట్లకు ఎగబాకింది. గత త్రైమాసికంలో అన్ని విభాగాల్లో మెరుగైన వృద్ధిని సాధించినట్టు, కొత్తగా 3 బిలియన్ డాలర్ల ఒప్పందాలు జరగడం కలిసొచ్చిందని కంపెనీ సీఈవో, ఎండీ సీ విజయకుమార్ తెలిపారు. ఇటీవల కాలంలో కృత్రిమ మేధస్సుకు డిమాండ్ నెలకొన్నదని, ముఖ్యంగా ఇండస్ట్రీస్, సర్వీసెస్ రంగ క్లయింట్లకు ఈ టెక్నాలజీ ఆధారంగా సేవలు అందిస్తున్నట్టు చెప్పారు. గత త్రైమాసికంలో కొత్తగా 2,862 మంది ఫ్రెషర్లు చేరవడంతో మొత్తం సిబ్బంది సంఖ్య 2,26,379కి చేరుకున్నారు. ప్రతిభ కలిగిన టెక్కీలకు జీతాలను 18 లక్షలనుంచి 22 లక్షలకు పెంచింది. మరోవైపు రెండు రూపా యల ముఖ విలువ కలిగిన ప్రతీ షేరుకు రూ.12 డివిడెండ్‌ను సంస్థ ప్రకటించింది.

# బ్యాంక్ ఖాతాదారులందరికీ బ్యాడ్ న్యూస్ భారీగా పెరిగిన ఏటీఎం ఛార్జీలు



దేశంలోనే ప్రముఖ ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తమ కస్టమర్లకు బిగ్ షాకిచ్చింది. ఏటీఎం ఛార్జీలను భారీగా పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఎస్‌బీఐ కస్టమర్లు ఇతర బ్యాంక్ ఏటీఎంల్లో జరిపే లావాదేవీలపై ఛార్జీలను సవరించింది. ఉచిత ట్రాన్సాక్షన్ల లిమిట్ పూర్తైన తర్వాత నిర్వహించే ఏటీఎం ఛార్జీలను భారీగా పెంచింది. ఈ పెంచిన ఛార్జీలు గత ఏడాది డిసెంబర్ నుంచి అమల్లోకి వచ్చాయి. సేవింగ్స్ అకౌంట్ వాడేవారితో పాటు శాలరీ అకౌంట్ వాడేవారికి ఏటీఎం రుసుములను పెంచింది. ఆటోమేటెడ్ డిపాజిట్ కమ్ విత్ డ్రావల్ మెషిన్ లావాదేవీల ఛార్జీలను కూడా సవరించింది. ఎంతవరకు పెంచింది..? ఇప్పటినుంచి ఎంత ఛార్జీలు పడతాయి? అనే వివరాలు ఈ కథనంలో చూద్దాం. పెంచిన ఛార్జీలు ఇవే. గత ఏడాది ఫిబ్రవరిలో ఏటీఎం ఛార్జీలను ఎస్‌బీఐ సవరించింది. ఆ తర్వాత ఇప్పుడు మొన్న డిసెంబర్‌లో మరోసారి మార్పులు చేసింది. ఎస్బీఐ కస్టమర్లు ఇతర బ్యాంకు ఏటీఎంల్లో పరిమిత సంఖ్య కంటే అధికంగా చేసే లావాదేవీల ఛార్జీలు పెరిగాయి. ఎస్‌బీఐ ఏటీఎంలో ఛార్జీలు ఎప్పటిలాగే ఉంటాయి. సొంత ఏటీఎం రుసుముల్లో ఎస్బీఐ ఎలాంటి మార్పులు చేయలేదు. ఇక నుంచి ఇతర ఏటీఎంల్లో లిమిట్‌కు మించి చేసే ప్రతీ విత్ డ్రాకు రూ.23ంజీఎస్టీ వసూలు చేస్తారు. గతంలో రూ.21 ఉండగా.. ఇప్పుడు అదనంగా రూ.2 పెంచింది. ఇక ఇతర బ్యాంకు ఏటీఎంల్లో బ్యాలెన్స్ చెక్, మినీ స్టేట్‌మెంట్ వంటి లావాదేవీలకు గతంలో రూ.10 ఉండగా.. ఇప్పుడు రూ.11కి పెంచింది. శాలరీ అకౌంట్ ఉందా..?ఇక ఉచిత ఏటీఎం లావాదేవీల సంఖ్యలో మార్పులు జరగలేదు. నెలకు ఐదు ట్రాన్సాక్షన్ల వరకు ఇతర ఏటీఎంలలో ఉచితంగా నిర్వహించుకోవచ్చు. ఆ తర్వాత చేసే ట్రాన్సాక్షన్లపై ఛార్జీలు వసూలు చేస్తారు. ఇక శాలరీ అకౌంట్ కలిగినవారు ఎస్బీఐయేతర ఏటీఎంల్లో నెలకు 10 లావాదేవీలు ఉచితంగా పొందవచ్చు. ఆ తర్వాత మాత్రమే ఛార్జీలు కట్ అవుతాయి. గతంలో శాలరీ ఖాతా కలిగినవారు ఎన్నిసార్లు అయినా ఉచితంగా వాడుకునే వెసులుబాటు ఉండగా.. ఇప్పుడు నిబంధనలు మార్చారు. ఇక బేసిక్ సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్ అకౌంట్లకు యధావిధిగా ఛార్జీలు ఉంటాయి. ఇక ఎస్బీఐ, కిసాన్ క్రెడిట్ కార్డు ఖాతాలకు సవరించి ఛార్జీలు వర్తించవని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన ప్రకటనలో తెలిపింది. డిసెంబర్ నుంచి అమల్లోకి వచ్చిన ఈ ఛార్జీలను కస్టమర్లు అందరూ గమనించాలని ఎస్బీఐ తెలిపింది. అనుగుణంగా ఏటీఎంలను వినియోగించాలని తెలిపింది.

బుధవారం, జనవరి 14, 2026

TGTEL/25/A3750 ... నిజమే ... నిజాయితీ

https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక



# సుప్రీం కోర్టుకు చేరిన జన నాయగన్ సినిమా వివాదం



కోలీవుడ్ హీరో విజయ్ దళపతి సినిమాలకు ఉండే ఫాలోయింగ్ గురించి చెప్పక్కర్లేదు. దాదాపు రెండు దశాబ్దాలుగా సినీప్రియులను అలరించిన విజయ్.. ఇప్పుడు రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. దీంతో ఆయన సినిమాలకు రిటైర్మెంట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే విజయ నటించిన చివరి సినిమా జన నాయగన్. ఇది ఆయన ఆఖరి సినిమా కావడంతో ఈ ప్రాజెక్ట్ పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే విడుదలైన ట్రైలర్, పోస్టర్స్ ఆకట్టుకున్నాయి. అంతా సవ్యంగా జరిగి ఉంటే.. సంక్రాంతి కానుకగా జనవరి 9న ఈసినిమా విడుదల కావాల్సి ఉంది. సినిమా విడుదలకు అన్ని సన్నాహాలు పూర్తయ్యాయి. ముందస్తు బుకింగ్‌లు కూడా ప్రారంభమయ్యాయి. కానీ చివరి దశలో 'జన నాయగన్ణ సెన్సార్ సమస్యను ఎదుర్కొంది. సెన్సార్ సర్టిఫికేట్ రాకపోవడంతో సినిమా విడుదలను వాయిదా వేయాల్సి వచ్చింది. ఇప్పుడు ఈ వివాదం సుప్రీంకోర్టుకు చేరుకుంది

జన నాయగన్ చిత్రానికి సెన్సార్ సర్టిఫికేట్ ఇవ్వకపోవడాన్ని సవాలు చేస్తూ నిర్మాతలు మద్రాస్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. విచారణ నిర్వహించిన సింగిల్ జడ్జి బెంచ్ సెన్సార్ బోర్డును సర్టిఫికేట్ జారీ చేయాలని ఆదేశించింది. అయితే, కొన్ని గంటల తర్వాత, మద్రాస్ హైకోర్టు స్వయంగా ఈ ఉత్తర్వుపై స్టే విధించింది. పిటిషన్ పై సరైన విచారణ జరపకుండానే ఈ ఉత్తర్వు జారీ అయిందని హైకోర్టు పేర్కొంది. దీంతో విచారణను జనవరి 21కి వాయిదా వేసింది. ఇక ఇప్పుడు నిర్మాతలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మద్రాస్ హైకోర్టు ఇచ్చిన స్టేను సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది.'జన నాయగన్ణ సినిమా రాజకీయ కథతో కూడుకున్నదని అంటున్నారు. విజయ్ స్వయంగా సినిమాలను వదిలి రాజకీయాల వైపు మొగ్గు చూపారు. ఈ నేపథ్యంలో విజయ్ పై రాజకీయ కుట్రలో భాగంగా 'జన నాయగన్ణ సినిమాను కలవరపెడుతున్నారని అంటున్నారు. జన నాయగన్ సినిమా విషయంలో ఎప్పుడు ఏం జరుగుతుందో అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు ఫ్యాన్స్.

# హీరోయిన్ అవ్వాలని ఇండస్ట్రీలోకి వచ్చింది



ఇండస్ట్రీలోకి హీరోయిన్ కావాలని వచ్చింది. కెరీర్ మొదట్లోనే చిన్న చిన్న అవకాశాలు అందుకుని ప్రేక్షకులకు దగ్గరయ్యింది. కానీ బుల్లితెరపై యాంకర్ గానే సెటిల్ అయ్యింది. ఊహించని విధంగా విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది. హీరోయిన్ మెటీరియల్ అయినప్పటికీ సైడ్ క్యారెక్టర్స్ తోనే నెట్టుకోస్తుంది. ఇంతకీ ఆ అ?మడు ఎవరో తెలుసా..?రెండు తెలుగు రాష్ట్రాల్లో విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది. తక్కువ సమయంలోనే బుల్లితెరపై తనకంటూ ఓ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. కానీ నిజానికి ఆమె హీరోయిన్ కావాలనే కలలతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. కెరీర్ మొదట్లో చిన్న చిన్న పాత్రలు పోషించింది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. ? రెండు తెలుగు రాష్ట్రాల్లో విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది. తక్కువ సమయంలోనే బుల్లితెరపై తనకంటూ ఓ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. కానీ నిజానికి ఆమె హీరోయిన్ కావాలనే కలలతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. కెరీర్ మొదట్లో చిన్న చిన్న పాత్రలు పోషించింది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. ?ఆమె మరెవరో కాదు.. శ్రీముఖి. ప్రేమ ఇష్క్ కాదల్ సినిమాతో కథనాయికగా వచ్చిన ఈ అమ్మడు.. తర్వాత హీరోయిన్ గా అవకాశాలు అందుకోలేకపోయింది. కొన్ని కొన్ని సినిమాల్లో సైడ్ క్యారెక్టర్స్ పోషించింది. చివరకు బుల్లితెరపై యాంకర్ గా సెటిల్ అయ్యింది.ఆమె మరెవరో కాదు.. శ్రీముఖి. ప్రేమ ఇష్క్ కాదల్ సినిమాతో కథనాయికగా వచ్చిన ఈ అమ్మడు.. తర్వాత హీరోయిన్ గా అవకాశాలు అందుకోలేకపోయింది. కొన్ని కొన్ని సినిమాల్లో సైడ్ క్యారెక్టర్స్ పోషించింది. చివరకు బుల్లితెరపై యాంకర్ గా సెటిల్ అయ్యింది.నిజామాబాద్ కు చెందిన శ్రీముఖి.. నటనపై ఆసక్తితో సినీరంగంలోకి అడుగుపెట్టింది. మొదట్లో సినిమాల్లో చిన్న చిన్న అవకాశాలు వచ్చాయి. 2010లో త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో అల్లు అర్జున్ నటించిన జులాయి సినిమాలో బన్నీ చెల్లిగా కనిపించింది. మొదటి సినిమాతోనే అందరి దృష్టిని ఆకర్షించింది. నిజామాబాద్ కు చెందిన శ్రీముఖి.. నటనపై ఆసక్తితో సినీరంగంలోకి అడుగుపెట్టింది. మొదట్లో సినిమాల్లో చిన్న చిన్న అవకాశాలు వచ్చాయి. 2010లో త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో అల్లు అర్జున్ నటించిన జులాయి సినిమాలో బన్నీ చెల్లిగా కనిపించింది. మొదటి సినిమాతోనే అందరి దృష్టిని ఆకర్షించింది.ఆ తర్వాత నేను శైలజ మూవీలో రామ్ అక్కగా కనిపించింది. అలాగే లైఫ్ ఈజ్ బ్యూటీఫుల్ మూవీలో చిన్న పాత్ర పోషించింది. తర్వాత అంతగా అవకాశాలు రాకపోవడంతో బుల్లితెరపైకి ఎంట్రీ ఇచ్చింది. టీవీల్లో పలు షోలలో యాంకర్ గా చేస్తూ మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. ఆ తర్వాత నేను శైలజ మూవీలో రామ్ అక్కగా కనిపించింది. అలాగే లైఫ్ ఈజ్ బ్యూటీఫుల్ మూవీలో చిన్న పాత్ర పోషించింది. తర్వాత అంతగా అవకాశాలు రాకపోవడంతో బుల్లితెరపైకి ఎంట్రీ ఇచ్చింది. టీవీల్లో పలు షోలలో యాంకర్ గా చేస్తూ మంచి క్రేజ్ సొంతం చేసుకుందిచాలా కాలంగా టీవీలో యాంకర్ గా కొనసాగుతున్న శ్రీముఖి.. కొన్నేళ్లుగా సినిమాలకు దూరంగా ఉన్న శ్రీముఖి.. ఇటీవల సమంత నటిస్తున్న మా ఇంటి బంగారం సినిమాలో కీలకపాత్ర పోషిస్తుంది. కొన్ని రోజుల క్రితం విడుదలైన టీజర్ లో శ్రీముఖి లుక్స్ ఒక్కసారిగా ఆశ్చర్యపరిచాయి. చాలా కాలంగా టీవీలో యాంకర్ గా కొనసాగుతున్న శ్రీముఖి.. కొన్నేళ్లుగా సినిమాలకు దూరంగా ఉన్న శ్రీముఖి.. ఇటీవల సమంత నటిస్తున్న మా ఇంటి బంగారం సినిమాలో కీలకపాత్ర పోషిస్తుంది. కొన్ని రోజుల క్రితం విడుదలైన టీజర్ లో శ్రీముఖి లుక్స్ ఒక్కసారిగా ఆశ్చర్యపరిచాయి.

# మన శంకర వరప్రసాద్ గారు'కు సూపర్ రెస్పాన్స్



మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటించిన లేటెస్ట్ చిత్రం 'మన శంకర వరప్రసాద్ గారు' (మీుఖు ్ర్షుఅమీుతీుఖ ఋతీుౌాతీుయిుఝ +ుతీబ) జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలై ప్రేక్షకుల నుంచి మంచి స్పందనను అందుకుంటోంది. విజయవంతమైన దర్శకుడు అనిల్ రావిపూడి తెరకెక్కించిన ఈ సినిమా, విడుదలైన మొదటి షో నుంచే అన్ని వర్గాల ప్రేక్షకుల నుంచి పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. ముఖ్యంగా కుటుంబ ప్రేక్షకులను ఆకట్టుకునేలా రూపొందిన ఈ చిత్రం సంక్రాంతి పండుగ వాతావరణానికి చక్కగా సరిపోతోందని సినీ విశ్లేషకులు అంటున్నారు. ఈ సినిమాలో చిరంజీవి చూపించిన ఎనర్జిటిక్ పెర్ఫార్మెన్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.చిరు కామెడీ టైమింగ్, ఎమోషనల్ సన్నివేశాల్లో నటన ప్రేక్షకులను బాగా మెప్పిస్తోంది. చాలా కాలం తర్వాత మెగాస్టార్‌ను వింటేజ్ స్టైల్‌లో చూసిన ఆనందం ఫ్యాన్స్‌లో స్పష్టంగా కనిపిస్తోంది. చిరంజీవి గతంలోని హిట్ సినిమాలను గుర్తు చేసేలా ఆయన స్క్రీన్ ప్రెజెన్స్ ఉండటంతో థియేటర్లలో విజిల్స్, క్లాప్స్ మారుమోగుతున్నాయి. ఇదిలా ఉండగా, తాజాగా మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తన తండ్రి చిరంజీవి నటించిన ఈ సినిమాను హైదరాబాద్‌లోని ఏఎంబీ మాల్‌లో వీక్షించారు. సినిమా మొత్తాన్ని ఎంతో డెలివరీ, స్క్రీన్ ఎనర్జీని రామ్ చరణ్ ప్రత్యేకంగా ప్రశంసించినట్టు ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. మెగా ఫ్యాన్స్‌కు ఇది మరింత ఆనందాన్ని కలిగించే విషయం.ఈ చిత్రంలో విక్టరీ వెంకటేష్ పవర్‌ఫుల్ క్యామియోలో కనిపించడం మరో హైలైట్‌గా నిలిచింది. ఆయన స్క్రీన్‌పై కనిపించిన ప్రతిసారి ప్రేక్షకుల నుంచి భారీ రెస్పాన్స్ వస్తోంది. అలాగే లేడీ సూపర్ స్టార్ నయనతార హీరోయిన్‌గా నటిస్తూ తన గ్లామర్‌తో పాటు ఎమోషనల్ యాక్టింగ్‌తో సినిమాకు బలమైన ఆధారం ఇచ్చింది.భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించిన ఈ సినిమాలో పాటలు, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కథకు బాగా సరిపోయాయి. ఇప్పటికే పాటలకు మంచి ఆదరణ లభిస్తుండగా, థియేటర్లలో కూడా బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ ప్రేక్షకులను ఎంగేజ్ చేస్తోంది. రేవంత్, హర్షవర్ధన్, సచిన్ ఖేడేకర్, అభినవ్ గోమటం తదితరులు కీలక పాత్రల్లో నటించి తమ పాత్రలకు న్యాయం చేశారు.

# పండుగ అందం అంతా ఈ బ్యూటీలోనే




అందాల

ముద్దుగుమ్మ ఆషికా రంగనాథన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. పండుగ అందం అంతా ఈ బ్యూటీలో కనిపిస్తుంది. లంగా వోణీల అచ్చం తెలుగు అమ్మాయిలా రెడీ తన అందంతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం ఈ బ్యూటీకి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.యంగ్ బ్యూటీ ఆషికా రంగనాథ్ గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. చిత్ర పరిశ్రమలోకి ఎంట్రీ చాలా తక్కువ సమయమే అయినప్పటికీ ఈ బ్యూటీ మంచి ఇమేజ్ క్రియేట్ చేసుకుంది.

యంగ్ బ్యూటీ ఆషికా రంగనాథ్ గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. చిత్ర పరిశ్రమలోకి ఎంట్రీ చాలా తక్కువ సమయమే అయినప్పటికీ ఈ బ్యూటీ మంచి ఇమేజ్ క్రియేట్ చేసుకుంది.నందమూరి కళ్యాణ్ రామ్ సరసన అమిగోస్ చిత్రంలో నటించ, టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిది ఈ చిన్నది. ఈ మూవీ అంతగా హిట్ అందుకోకపోయినప్పటికీ ఈ అమ్మడుకు మాత్రం మంచి క్రేజ్ వచ్చింది. ఈ మూవీ తర్వాత వరసగా సినిమాల్లో ఛాన్స్ లు కొట్టేసింది.నందమూరి కళ్యాణ్ రామ్ సరసన అమిగోస్ చిత్రంలో నటించ, టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిది ఈ చిన్నది. ఈ మూవీ అంతగా హిట్ అందుకోకపోయినప్పటికీ ఈ అమ్మడుకు మాత్రం మంచి క్రేజ్ వచ్చింది. ఈ మూవీ తర్వాత వరసగా సినిమాల్లో ఛాన్స్ లు కొట్టేసింది.ఈ అమ్మడు నాగార్జున సరస నా సామి రంగ మూవీలో నటించి తన నటనతో అందరినీ ఆకట్టుకుంది. ఇ ఈ సంక్రాంతి పండుగకు భర్త మహాశయులకు అనే సినిమా ద్వారా థియేటర్లో సందడి చేయనుంది. ఈ క్రమంలోనే ఈ బ్యూటీ నెట్టింట తన అందాలతో హల్ చల్ చేస్తుంది.ఈ అమ్మడు నాగార్జున సరస నా సామి రంగ మూవీలో నటించి తన నటనతో అందరినీ ఆకట్టుకుంది. ఇ ఈ సంక్రాంతి పండుగకు భర్త మహాశయులకు అనే సినిమా ద్వారా థియేటర్లో సందడి చేయనుంది. ఈ క్రమంలోనే ఈ బ్యూటీ నెట్టింట తన అందాలతో హల్ చల్ చేస్తుంది.ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటూ తన అభిమానులను ఆకట్టుకుంటుంది ఈ బ్యూటీ. తన క్యూట్ లేటెస్ట్ ఫొటోస్ షేర్ చేస్తూ అందరి మనసు దోచేస్తుంటుంది. ఈ క్రమంలోనే ఈ ముద్దుగుమ్మ లంగావోణీలో ఉన్న క్యూట్ ఫొటోస్ షేర్ చేసింది.ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటూ తన అభిమానులను ఆకట్టుకుంటుంది ఈ బ్యూటీ. తన క్యూట్ లేటెస్ట్ ఫొటోస్ షేర్ చేస్తూ అందరి మనసు దోచేస్తుంటుంది. ఈ క్రమంలోనే ఈ ముద్దుగుమ్మ లంగావోణీలో ఉన్న క్యూట్ ఫొటోస్ షేర్ చేసింది.తాజాగా ఈ ముద్దుగుమ్మ లైట్ పీచు కలర్ లెహెంగాలో దిగిన ఫొటోస్ షేర్ చేసింది. ఇక ఆ ఫొటోస్ చూస్తే పండగ వాతావరణం నీలోనే కనిపిస్తుందని కామెంట్స్ చేస్తున్నారు ఈ అమ్మడు అభిమానులు. ప్రస్తుతం ఈ ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.తాజాగా ఈ ముద్దుగుమ్మ లైట్ పీచు కలర్ లెహెంగాలో దిగిన ఫొటోస్ షేర్ చేసింది. ఇక ఆ ఫొటోస్ చూస్తే పండగ వాతావరణం నీలోనే కనిపిస్తుందని కామెంట్స్ చేస్తున్నారు ఈ అమ్మడు అభిమానులు. ప్రస్తుతం ఈ ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.


# ఆ మెగాస్టార్‌ను మళ్లీ చూశా బాస్ రప్ఫాడించారు



మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటించిన లేటెస్ట్ సినిమా 'మన శంకర వర ప్రసాద్‌గారు'. సంక్రాంతి కానుకగా ఇవాళ (జనవరి 12) ఈ మెగా మూవీథియేటర్లలో అడుగు పెట్టింది. ప్రీమియర్స్ షో నుంచే బ్లాక్ బస్టర్ టాక్ తెచ్చుకున్న ఈ మూవీ ఇప్పటికే రికార్డుల వేట మొదలు పెట్టింది. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ఓవర్సీస్ లోనూ ఈ మెగా మూవీకి భారీ వసూళ్లు వస్తున్నాయని తెలుస్తోంది. అనిల్ రావిపూడి తెరకెక్కించిన మన శంకరవరప్రసాద్ గారు సినిమాలో లేడీ సూపర్ స్టార్ నయన తార హీరోయిన్ గా నటించింది. అలాగే విక్టరీ వెంకటేష్ మరో కీలక పాత్రలో మెరిశాడు. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్స్ పై సాహు గారపాటి, సుష్మిత కొణిదెల సంయుక్తంగా ఈ మెగా మూవీని నిర్మించారు.కాగా సామాన్యులతో పాటు సెలబ్రిటీలు కూడా మన శంకరవరప్రసాద్ సినిమాను వీక్షిస్తున్నాను. కుటుంబ సభ్యులతో కలిసి థియేటర్లకు వెళ్లి మెగా మూవీని ఆస్వాదిస్తున్నారు. అనంతరం ఆ విశేషాలను సోషల్ మీడియా వేదికగా షేర్ చేసుకుంటున్నారు. ఈ క్రమంలో టాలీవుడ్ యంగ్ హీరో కిరణ్ అబ్బవరం మన శంకరవరప్రసాద్ గారు సినిమాను చూశారు. అనంతరం ట్విట్టర్ వేదికగా తన అభిప్రాయాలను పంచుకున్నాడు. 'ఆ స్వాగ్ .. స్టైలూ .. ఆ టైమింగు ..మళ్లీ చూసాం.. నిన్న రాత్రి ఇవన్నీ ఇంతలా ఉంటుంది అని తెలియక నార్మల్‌గా థియేటర్లోకి వెళ్లాం.. ఇప్పుడు పక్కా ప్లాన్డ్‌గా పేపర్స్ తో వెళ్దాం.. అనిల్ రావిపూడి అన్నా.. చిరంజీవి.. వెంకీ మామ సార్ ఆ ఇంటర్వెల్ షాట్.. రఫ్ఫాడించారు' అని రాసుకొచ్చాడు కిరణ్ అబ్బవరం. ప్రస్తుతంఈ ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

# విభిన్న కథాంశంతో నేను రెడీ

యువ నటుడు హవీష్ హీరోగా అగ్ర దర్శకుడు నక్కిన త్రినాథరావు తెరకెక్కిస్తున్న కమర్షియల్ ఎంటర్‌టైనర్ 'నేను రెడీ'. కావ్య థపర్ కథనాయిక.



హర్నిక్స్ ఇండియా ఎల్‌ఎల్‌పి పతాకంపై నిఖిల కోనేరు నిర్మిస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణ దశలో ఉంది. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలపై మంచి హైప్ క్రియేటయ్యిందని మేకర్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఇటీవల విడుదలైన టీజర్‌ని గమనిస్తే.. ఒక ప్రైవేటు కంపెనీలో పనిచేసే మధ్య తరగతి ఆంధ్ర యువకుడికీ, ఒక మధ్య తరగతి తెలంగాణ అమ్మాయితో నిశ్చితార్థం జరగడం, రెండు ప్రాంతాల భిన్న నాగరికతల కారణంగా వారిద్దరి మధ్య ఊహించని సంఘర్షణ ఎదురవ్వడం ట్రైలర్‌లో ఆసక్తికరంగా అనిపించింది.వేసవిలో విడుదల కానున్న ఈ చిత్రంలో బ్రహ్మానందం, శ్రీలక్ష్మి, వెన్నెల కిశోర్, మురళీశర్మ, వీటీవీ గణేశ్, గోపరాజు రమణ, హరితేజ, రూపలక్ష్మి తదితరులు ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి కథ, మాటలు: విక్రాంత్ శ్రీనివాస్, కెమెరా: నిజార్ షఫీ, సంగీతం: మిక్కీ జె.మేయర్.

Publisher, Owner And Editor Boddupally Mallaiah 3-62, Yendabetla, Nagarkurnool, Telangan - 509209,
Printer, Gundur Shyam , Shyam Agencies Telkapally(M), Telangana 509385. Published 2-48/1 Near Hanuman Temple, Telkapally(M) Dist.Nagarkurnool, Telangana 509385.
Ph 9441946907, Email : nijamenijayithi@gmail.com Website : nijamenijayithi.com